ప్రజాశక్తి
అనంతపురం
గురువారం
జనవరి-4
2018
పేజీలు: 12



ఉత్తేజభరితం... ఉత్సాహభరితం..

◆ ఆకట్టుకున్న రెండో రోజు ప్రదర్శనలు

◆ ఆసక్తిగా బళ్లారి రాఘవ సాంస్కృతిక ఉత్సవాలు

ప్రజాశక్తి- అనంతపురం సిటీ

ప్రజానాట్యమండలి 9వ రాష్ట్ర మహాసభల సందర్భంగా బళ్లారి రాఘవ ప్రజా సాంస్కతిక ఉత్సవాలు ఉత్సాహభరిత వాతావరణంలోనూ, ఉత్తేజపూరితంగా సాగుతున్నాయి. ప్రజానాట్యమండలి మహాసభల్లో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులతో రాష్ట్రంలో ప్రజా కళల తీరు, ప్రభుత్వ విధానాలపై చర్చిస్తూనే, సాయంత్రం వేళల్లో బళ్లారి రాఘవ ప్రజా సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా కళా ప్రదర్శనలు సాగుతున్నాయి. ఈ ఉత్సవాల రెండో రోజు అయిన బుధవారం నాడు ఉదయం లలిత కళా పరిషత్‌లో మహాసభలను పతాకావిష్కరణ ద్వారా చేపట్టారు. తదనంతరం వాసునగర్‌లో సభలు ప్రారంభమయ్యాయి. ప్రజానాట్యమండలి సహాయ కార్యదర్శి క్రాంతికుమార్ అమరవీరులకు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తదనంగా సిఐటియు నాయకులు వి.రాంభూపాల్ ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ అభివృద్ధి కన్వీనర్ జి.ఓబుళు, తెలంగాణ ప్రజానాట్యమండలి కార్యదర్శి దేవేంద్ర, సీనియర్ నాయకులు జగరాజులు సందేశమిచ్చారు. తదనంతరం ప్రతినిధుల సభ జరిగింది. సాయంత్రం ప్రతినిధులు నీలం రంగు టీషర్టులు ధరించి నగరంలో లలిత కళాపరిషత్ హాలు నుంచి ఆర్ట్సు కళాశాల మైదానం వరకు జిల్లాల వారీగా ప్రదర్శనలు చేపట్టారు.

బళ్లారి రాఘవ ప్రజా సాంస్కృతిక ఉత్సవాల పేరుతో అనంతపురం నగరంలోని ఆర్ట్సు కళాశాల మైదానంలో జరుగుతున్న కళా ప్రదర్శనలు నగరవాసులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ఆలోచనా త్మకంగానూ, సందేశపూర్వకంగా ఉంటుండటంతో యువత, మధ్యతరగతి ప్రజలు అమితాసక్తితో ప్రదర్శనలను తిలకిస్తున్నారు. మూడు రోజులపాటు సాగుతున్న ఈ ప్రదర్శనల రెండవ రోజు అయిన బుధవారం నాడు కేంద్ర సాహితీ పురస్కార గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. మానవతా రక్తదాతల

వార్త 4లో



ఆకట్టుకుంటున్న ప్రదర్శనలు..



ఆర్ట్స్ కళాశాల మైదానంలో ప్రదర్శన నిర్వహిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

నిరుద్యోగులకు దళారుల వల

◆ కియాలో ఉద్యోగాల పేరుతో రూ.లక్షలు వసూలు

◆ ముఖ్య నాయకుల అనుచరులే పాత్రదారులు

◆ మోసపోతున్న అమాయక నిరుద్యోగులు

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

జిల్లాలో కియా పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అతి త్వరలో కియా కార్లు అనంత రోడ్డుపై చక్కర్లు కొట్టనున్నాయి. కియా మాయతో పెనుకొండ, రాప్తాడు, అనంతపురం, నేషనల్ హైవే పక్కనున్న భూముల ధరలు ఆమాంతం పెరిగాయి. అయితే దీనిని కొందరు పచ్చనేతలు, ముఖ్య నాయకుల అనుచరులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఆ సంస్థలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి అమాయకులతో డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు తప్పని పరిస్థితులలో పచ్చ దళారులు వేసే వలలో పడి మోసపోతున్నారు.

జిల్లా వ్యాప్తంగా సుమారుగా రెండు లక్షల మంది నిరుద్యోగులు ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారు. టిడిపి అధికారం చేపట్టిన నాలుగు సవంత్సరాల కాలంలో అనేక హామీలను ఇచ్చింది. పరిశ్రమల స్థాపన పేరుతో పెద్దఎత్తున జిల్లాలో ప్రచారం సాగుతున్నది. అధినేత స్వయంగా పర్యటన చేసిన ప్రతి సందర్భంగా పరిశ్రమల గురించి మాట్లాడారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కియా మోటార్స్ ఆటోమొబైల్స్ సంస్థ పెనుకొండ మండలం ఎర్రమంచి గ్రామం వద్ద రూ.13 వేల కోట్లతో కార్ల తయారీ పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం పూనుకుంది. ఇక్కడ పనులను త్వరితగతిన పూర్తి చేసి 2019 కల్లా ఉత్పాదనలను చేపట్టాలని చూస్తున్నది. పరిశ్రమలన్నింటికీ అవసరమైన నీటిని గొల్లపల్లి రిజర్వాయర్ నుంయి ఇచ్చేందుకు ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. అయితే ప్రభుత్వం ప్రచారంలో చూపిన ఉత్సాహం ఆచరణలో చూపటం లేదు. కియా ప్రారంభం అయితే 4 వేల మందికి ప్రత్యక్షంగా, 7 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ప్రభుత్వ అంచనా వేసింది. ప్రధానంగా కియా పరిశ్రమ పేరు ఇప్పుడు అందరి నోళ్లలో నానుతున్నది. ఇతర పరిశ్రమలు కాంపౌండ్ గోడలకు నోచుకోని పరిస్థితి ఉంటే కియాను మాత్రం 2019లో రోల్‌మాడల్‌గా నిలపాలన్నది టిడిపి అధినేత చంద్రబాబు లక్ష్యం. ఆ దిశలో జిల్లాలో శరవేగంగా పనులు జరుగుతున్నట్లు జిల్లా స్థాయి అధికారులు చెబుతున్నాయి. నిరంతరం జిల్లా కలెక్టర్ ఆ ప్రాజెక్టును పరిశీలించి వివరాలను ప్రభుత్వానికి అందజేస్తున్నారు. కియా సమీప ప్రాంతాలు మొదలుకుని అనుంతపురం, రాప్తాడు, పెనుకొండ, హిందూపురం, హైవే భూముల ధరలు, ఇంటి అద్దెలు బారీ స్థాయిలో పెరిగిపోయాయి. కియా గురించి గొప్ప ప్రచారం జరుగుతుండడంతో ఈ అవకాశాన్ని కొందరు ముఖ్య నాయకులు అనుచరులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. కియా సంస్థలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ముందుగా చెల్లిస్తే ఉద్యోగం గ్యారెంటీతో పాటు నగదులో కొంద డిస్కౌంట్ ఆఫర్లు ఇస్తున్నారు. జనవరి, ఫిబ్రవరిలో కియా పరిశ్రమ పనులు కొలక్కి రానుండడంతో నిరుద్యోగులలో మరింత ఉత్కంఠతను ప్రేరేపించి అక్రమార్కులు దండుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్యోగం కోసం రాప్తాడు ప్రాంతానికి చెందిన ఓ నిరుద్యోగి

వార్త 4లో



రుణమాఫీ కోసం పడిగాపులు

విడుదలవని పూర్తి స్థాయి నిధులు

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి



ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ మూడో విడత డబ్బుల కోసం రైతులు ముప్పుతిప్పులు పడాల్సి వస్తోంది. నెలలు గడుస్తున్నా రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమవలేదు. ఆ డబ్బుల కోసం అధికారులు, బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ప్రభుత్వం మాఫీ డబ్బులు మంజూరు చేసినట్టు ప్రకటించింది. కాని ఇంత వరకు పూర్తి స్థాయిలో డబ్బులు విడుదల చేయలేదు. దీంతో బ్యాంకులు అప్‌లోడ్ చేసినా ఖాతాల్లో జమవలేదు. దీనికి వాస్తవ విషయాలు వెల్లడించకుండా ఇతర కారణాలను సాకులుగా చూపుతున్నారు. అనంతపురం జిల్లాలో మొత్తం రూ.2727.94 కోట్లు రుణమాఫీ మొత్తంగా తేల్చారు. ఇందులో మొదటి విడత కింద రూ.1062 కోట్లు విడుదల చేశారు. ఆ తరువాత రెండో విడత కింద రూ.416 కోట్లు మంజూరయ్యాయి. మూడవ విడత గత ఏడాదే ఇవ్వాల్సి ఉన్నప్పటికీ జాప్యం చేస్తూ వచ్చారు. రైతుల నుంచి ఆందోళనలు వ్యక్తమవడంతో మంజూరు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.దీని ప్రకారం రావాల్సిన రూ.418 కోట్లు వడ్డీ కలిపి రూ.502 కోట్లు రైతులకు జమవాల్సి ఉంది. కాని ఇప్పటి వరకు రూ.269 కోట్లు రైతుల ఖాతాల్లో జమవలేదు. మిగిలిన రూ.237 కోట్లు జమవ్వాల్సి ఉంది. దీని కోసం రైతులు నెలల తరబడి వేచి చూస్తున్నారు.

బ్యాంకు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు...

సన్నప్పయ్య రైతు మన్నీలా గ్రామం అనంతపురం రూరల్ మండలం

రూ.1.20 లక్షల వరకు బ్యాంకు అప్పు ఉండింది. ఇదంతా రుణమాఫీ పోతున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు మొదటి రెండు విడతలు డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమయ్యాయి.

వార్త 4లో

ఫార్మాడీ విద్యార్థుల పట్ల చిన్నచూపు తగదు



నిరసన తెలియజేస్తున్న ఫార్మాడీ విద్యార్థులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

క్లినికల్ ఫార్మాసిస్ట్ కేడర్ ను తీసుకు వచ్చి ప్రతి 50 పడకల ఆసుపత్రికి ఒక క్లినికల్ ఫార్మాసిస్ట్ నియమించాలని ఫారమ్ డి విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే దీక్షలు బుధవారం రెండో రోజుకు చేరుకున్నాయి. డాక్టర్ ఆఫ్ ఫార్మసీ అసోసియేషన్ నాయకులు లక్ష్మీకాంత్ మాట్లాడుతూ డాక్టర్ ఆఫ్ ఫార్మసీ (ఫార్మడి) అనే కోర్సును 2008 వ సంవత్సరం లో భారత ప్రభుత్వం ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సయుక్తంగా ఈ దేశం లోకి ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటికి 4 బ్యాచ్‌ల విద్యార్థులు బయటకు వచ్చారన్నారు. ఇప్పటికీ వారికి ప్రభుత్వం ఎటువంటి ఉపాధి మార్గాలు చూపించడం లేదన్నారు. గడచిన నాలుగు సంవత్సరాల నుంచి అనేక మార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి ఈ సమస్యను తీసుకుని వెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అసోషియేషన్ ఆఫ్ డాక్టర్ ఆఫ్ ఫార్మసీ రాష్ట్ర వ్యాప్త దీక్షలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పరిష్కారం చూపేంత వరకు నిరసన ఆపబోమని స్పష్టం చేశారు. క్లినికల్ రీసెర్చ్ సెంటర్‌లలో ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేషన్‌గా డాక్టర్ ఫార్మసీ వారిని నియమించాలన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేందుకు అనుమతి ఇవ్వాలన్నారు. ప్రతి ఆసుపత్రిలో పేషంట్ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కు ఒక డ్రగ్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. సెక్షన్ 42 ఫార్మసీ యాక్ట్ ని రాష్ట్రంలో కఠినంగా అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రుద్ర, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



కియా మోటార్ నూతన సిఇఒగా కుక్ హుస్ షిమ్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

పెనుకొండలో నిర్మిస్తున్న కియా మోటార్స్ నూతన సిఇఓ గా కుక్ హుస్ షిమ్ ను నియమించినట్లు కియా మోటార్స్ ఇండియా సంస్థ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కియా మోటార్స్ ఇండియా ఆపరేషన్స్ బాధ్యతలు షిమ్ తక్షణం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. 30 సంవత్సరాలు అపార అనుభవం కలిగిన షిమ్ నేతృత్వంలో 1.1 బిలియన్ పెట్టుబడులను ఇండియాకు రానున్నట్లు వారు తెలిపారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు అందిస్తాం

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రంగనాయకులు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ఐద విడుత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా 2వ వార్డు చౌడేశ్వరి కాలనీ, 9వ వార్డు లక్ష్మీపురం, 21వ వార్డు మోతుకపల్లి, 19వ వార్డు, విద్యానగర్‌లో వార్డు సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాము, కమీషనర్ భాగ్యలక్ష్మి, కౌన్సిలర్లు శాంత, నాగమ్మ, రాధమ్మ, అంజినప్ప, పట్టణాధ్యక్షులు తిమ్మయ్య పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్

మండలపరిధిలోని కురుబవాండ్లపల్లి, వెంకటగిరిపాళ్యం పంచాయితీలలో బుధవారం 5వవిడుత జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సమస్యలు పరిష్కరించడానికి జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఒ శంకరప్ప, సిడిపిఒ జోష్ఫు, ఎంపిపి యశోదమ్మ, జడ్పీటీసీ నారాయణస్వామి, సర్పంచి అశ్వర్థనారాయణ పాల్గొన్నారు.

వృత్తిశిక్షణపై పాఠశాలల్లో అవగాహన

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

వృత్తిశిక్షణ పై విద్యార్థుల్లో అవగాహన కల్పించడానికి వృత్తిశిక్షణ అధ్యాపకులు బుధవారం వివిధ పాఠశాలలో విద్యార్థులతో సమావేశమై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ జిల్లా వృత్తి శిక్షణ అధికారి ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనితాకుమారి ఆధ్వర్యంలో వృత్తిశిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభాకర్, తిప్పేస్వామి, నందిని నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

న్యాయవాదుల సంఘాలు డిమాండ్

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

జిల్లాలోనే ప్రాముఖ్యత పొందిన హిందూపురం పట్టణాన్ని వెంటనే జిల్లా కేంద్రంగా ప్రకటించాలని హిందూపురం బార్ అసోషియేషన్, బిసి న్యాయవాదుల సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం ఈ విషయంపై డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు రామచంద్రారెడ్డి, ఇందాద్, శివశంకర్, శ్రీరాములు మాట్లాడుతూ వ్యాపార కేంద్రంగా, పారిశ్రామిక వాడ, జాతీయ స్థాయి మార్కెట్‌యార్డుతోపాటు ఇప్పటికే దాదాపు 2లక్షలు జనాభా దాటిన హిందూపురం పట్టణంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీరామిరెడ్డి, సిద్దు,రమేష్, శ్రీనివాసరెడ్డి, సత్యానారాయణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర అభివృద్ధి పనులు వేగవంతం

కలెక్టర్ వీరపాండియన్

ప్రజాశక్తి-మడకశిర రూరల్

5వ విడత, జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా నేడు మడకశిర మండ లంలోని ఆమిదాలగొంది, ఆర్.అనంతపురం మున్సిపాలిటీ పరిధిలోని 2, 8 వార్డులలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా శివాపురంలో ఏర్పాటు చేసిన జిల్లాకలెక్టర్ వీరపాండియన్ ఎమ్మెల్యే ఈరన్న, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఛైర్మన్ శరణ్య సుబ్బరాయుడు ఎంపిపి బొజ్జప్ప, కమిషనర్ సంపం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ మడకశిర తాలూకాను అన్ని విధాలుగా కృషిచేస్తామని సంవత్సర అంతం లోపు హంద్రీనీవా కాలువల ద్వారా చెరువులను నింపుతామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐ శుభకుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ లింగన్న, పోలీస్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లోకేష్, కన్వీనర్ రామాంజినేయులు, పట్టణ అధ్యక్షులు మనోహర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే ఓట్లు అడుగుతాం

జన్మభూమి- మాఊరు సభల్లో ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-విలేకరులు

అనంతపురం కలెక్టరేట్:కుటుంబ ఆరోగ్యంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా రెండో రోజు నగరంలోని 7, 37, 42 డివిజన్‌లలో నిర్వహించారు. కుటుంబ ఆరోగ్యం- సమాజ వికాసం అనే అంశంపై అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు నగర కమిషనర్ సత్యనారాయణమూర్తి, డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, సెక్రటరీ జ్యోతిలక్ష్మి, పీటిసి ప్రిన్సిపల్ వెంకటరామిరెడ్డి, శిక్షణ ఐపీఎస్ అధికారులు, మాజీ జెడ్పీ ఛైర్మెన్ చమన్‌సాబ్, ఉప మేయర్ సాకే గంపన్న, వడ్డెర ఫెడరేషన్ ఛైర్మన్ దేవళ్లమురళి తదితరులు హాజరయ్యారు. తాగునీటి కోసం రూ. 198 కోట్లతో నూతన పైపులైను పనులు చేపట్టినట్లు చెప్పారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేసిన చెక్కులను చంద్రన్న బీమా బాండ్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి టీం లీడర్లు హెల్త్ ఆఫీసర్లు ఆదిశేషయ్య, అదనపు కమిషనర్ కృష్ణమూర్తి, మెప్మా పీడీ సావిత్రి, హౌసింగ్ పీడీ లక్ష్మీనారాయణమ్మ, కార్పొరేటర్లు విజయశ్రీ, నటేష్‌చౌదరి, చంద్రకళ, సరళ, ఆదినారాయణ, కో ఆప్షన్ సభ్యులు శివబాల, చంద్రశేఖరయ్య, టిడిపి నాయకులు రాయల్ కొండయ్య, న్యాయవాది ఆదెన్న, మధుసూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రొద్దంలో..

ప్రజలు సమస్యలు పరిష్కారమయి రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ కావాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని పెనుకొండ ఎమ్మెల్యే బికె పార్థసారధి పేర్కొన్నారు. బుధవారం రొద్దం మండల పరిధిలోని చిన్నమంతూరు, చెరుకూరు గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. కియా ఫ్యాక్టరీ రావడంతో లక్ష రూపాయలుపలుకుతున్న ఎకరం భూమి కోటి రూపాయలు ధర పెరిగిందన్నారు గొల్లపల్లి రిజర్వాయర్ ద్వారా మొదటి దశగా 60 చెరువులకు నీరు విడుదల చేస్తామన్నారు. పెన్నానదిలో సబ్‌సర్ఫేజ్ డ్యామ్ నిర్మించి భూగర్భజలాలు పెంపొందించేందుకు కృషిచేస్తామన్నారు. చిన్నమంతూరు, రంగేపల్లి గ్రామాల్లో తారురోడ్డు పనులకు భూమిపూజ చేశారు. స్థానిక సర్పంచి భర్త రామచంద్ర అనేక సమస్యలు వివరించగా మీరు చెప్పినవన్నీ పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్నప్పయ్య, మార్కెట్ యార్డు ఛైర్మన్ వెంకటరామిరెడ్డి, హౌసింగ్ ఇఇ శ్రీనివాసులు, తహశీల్దార్ నాగేంద్ర, ఎంపిడిఒ యాదేంద్ర, ఇఒఆర్‌డి నసీమా తదితరులు పాల్గొన్నారు.



ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

చిలమత్తూరులో..

మండలంలోని పలగల పల్లి పంచాయితీలో బుధవారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమం అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో సజావుగా జరిగింది. సర్పంచి జయశంకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి మండల ప్రత్యేకాధికారి శుభదాస్, మండలాధ్యక్షురాలు నౌజియాభాను, జడ్పీటీసీ లక్ష్మీనారాయణరెడ్డి ముఖ్యులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతో సజావుగా నిర్వహించారు. ముఖ్యంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించి చీర, సారెతో పాటు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మారుతి, ఇన్‌చార్జ్ ఎంపిడిఒ రమణమూర్తి, వైద్యాధికారి సౌజన్య, సుదర్శన్‌రెడ్డి, వ్యవసాయాధికారి శ్రీలత, ఎపిఒ అమరావతి, ఎపిఎన్ నారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నా గమ్మ సర్పంచులు బాలాజి లక్ష్మీనరసింహస్వామి, మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, టిడిపి నాయకులు అన్వార్ అహ్మద్, పాపన్న, లక్ష్మీనారాయణ యాదవ్, మాజీ సర్పంచి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురంలో...

ప్రజాసమస్యల పరిష్కార వేదిక జన్మభూమి-మాఊరు కార్యక్రమమని ఎమ్మెల్యే ఈరన్న పేర్కొన్నారు. బుధవారం మండల పరిదిలోని ఆలదపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణంలో సర్పంచి పాండురంగప్ప అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ఈరన్న, ఎంపిడిఓ రామారావు, ఎంఇఓ సత్యనారాయణ, ఎంపిపి గోవిందరాయ, జడ్పీటీసీ రత్నమ్మ, నరసింహమూర్తి, మండల ప్రత్యేకాధికారి రామేశ్వరరావు, తహశీల్దార్ ఓబన్న, ఎడి రామ్మోహన్‌రావు, మండల కన్వీనర్ శివరుద్రప్ప, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మల్లికార్జున, హార్టికల్చర్ వేణు, ఎఒ శేకన్న, హులుకూరు కాంతరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మంజునాథ్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండలో...

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికే జన్మభూమి -మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని జడ్పీటీసీ శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. మండల పరిధిలోని చిగతుర్పు, కెఎన్‌పల్లి పంచాయితీల్లో బుధవారం జన్మభూమి -మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీతో పాటు ఎంపిపి సన్నీరప్ప, తహశీల్దార్ మోహన్‌దాస్, ఎంపిడిఒ శివయ్య, సర్పంచులు గంగమ్మ, మహాలింగప్ప, దాసన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, వైస్ ఎంపిపి తిప్పేస్వామి, ఐసిడిఎస్ సిడిపిఓ ఇందిరాదేవి, సూపర్‌వైజర్ లీలావతి, ఎంపిటిసిలు బోజరాజు, అశోక్‌కుమార్, గిరి తిమ్మప్ప, సురేష్, కృష్ణమూర్తి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

బొలేరో వాహనాన్ని ఢీకొన్న కారు

◆ఒకరి పరిస్థితి విషమం, 9మందికి తీవ్ర గాయాలు ◆క్షతగాత్రులంతా అయ్యప్ప భక్తులు



ప్రమాదానికి గురైన వాహనాన్ని పరిశీలిస్తున్న స్థానికులు

ప్రజాశక్తి -బత్తలపల్లి

అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై మండల పరిధిలోని కొడేకండ్ల వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షత గాత్రులంతా అయ్యప్ప మాలధారులు. ప్రమాదానికి సంబంధించిన వివరాలు...గుత్తి మండలం తొండపాడు గ్రామానికి చెందిన 14 మంది అయ్యప్ప మాలధారులు ఇరుముడి ధరించి రెండు బొలేరో వాహనాలలో బయలుదేరారు. స్థానికంగా ఉన్న రంగనాథస్వామి ఆలయంలో ఇరుముడి ధరించి వాహనాలలో ప్రయాణం సాగించారు. బత్తలపల్లి మండలం కొడేకండ్ల వద్దకు రాగానే కదిరివైపు నుంచి వస్తున్న కారు బొలేరోను ఢీకొంది. ప్రమాద తీవ్రతకు బొలేరో వాహనం రెండు పల్టీలు కొట్టి రోడ్డు పక్కన బోల్తాపడింది. ఈ ప్రమాదంలో అయ్యప్ప భక్తులు లీలావతి, గంగేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, రాజు, శివయ్య, మహేశ్, రంగనాథస్వామి, ఆలయ అర్చకులు మురళీ కృష్ణ, రంగనాయకి, బొలేరో వాహనం డ్రైవర్ షేక్షావలి తీవ్రంగా గాయపడ్డారు. వీరిని 108 వాహనంలో బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. కారు ఎయిర్ బెలూన్ తెరుచుకోవడంతో కారు డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు. అనంతరం సంఘటనా స్థలం నుంచి పరారయ్యాడు. చుట్టుపక్కల గ్రామ ప్రజల పెద్ద సంఖ్యలో తరలివచ్చి సహాయ కార్యక్రమాలు చేశారు. సమాచారం అందుకున్న ఎస్ఐ హరున్‌బాషా తమ సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ బోల్తా .. వ్యక్తి మృతి

ప్రజాశక్తి-నార్పల

మండల పరిధిలోని గూగూడు గ్రామ సమీపంలో మంగళవారం రాత్రి ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల వివరాల మేరకు.. తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామానికి చెందిన ఆదెప్ప తన నూతన ఇంటికి స్లాబ్ వేయటానికి తాడిపత్రి నుంచి ఇనుప కడ్డీలు, కర్రలు ట్రాక్టరులో తీసుకువెళుతున్నారు. గూగూడు సమీపంలోకి రాగానే తగ్గ(ప్రాంతంలో ట్రాక్టరు అదుపుతప్పడంతో ట్రాలీ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఆదెప్ప, డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని అనంతపురం సవీరా ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్సకై బెంగళూరుకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదెప్ప (45) బుధవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-కొత్తచెరువు

మండలకేంద్రానికి సమీపంలో శ్రీవిద్యా డిగ్రీకళాశాల వద్ద బుధవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు అయ్యాయి. చెన్నేకొత్తపల్లి మండలం పెద్దమొగలాయిపల్లికి చెందిన హరి ద్విచక్రవాహనంలో అత్తగారి గ్రామమైన కొత్తచెరువు మండలం పాత దేవరపల్లికి ద్విచక్రవాహనంలో వస్తున్నాడు. ఆయన వాహనం మండలకేంద్రానికి సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడిన హరిని కొత్తచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన చికిత్స కోసం అనంతపురం ఆసుపత్రి తీసుకెళ్లారు.

ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

పట్టణంలో మేళాపురం యూనియన్ పెట్రోల్ బంక్ సమీపంలో నీళ్ల ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఈశ్వరప్ప(45) మృతిచెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. సిఐ చిన్నగోవిందు అందించిన వివరాల మేరకు మినరల్ ట్యాంకర్ ఎపి27 జెే6482 డ్రైవర్ తాగి నిర్లక్ష్యంగా ట్యాంకరును తోలుతూ ఎదురుగా ద్విచక్రవాహనంలో వస్తున్న ఈశ్వరప్పపై ఎక్కించాడు. ఈశ్వరప్ప అక్కడికక్కడే మృతిచెందాడు. ఇది పూర్తిగా ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యమేనని ఇతనిపై 304ఎ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

కూడేరులో రాస్తారోకో

ప్రజాశక్తి - కూడేరు

సమాజంలో నేటికీ కులవివక్ష దళితులపై కొనసాగుతున్నా.. రాజకీయ నాయకుల పలుకుబడితో కొందరు పోలీసుల చట్టాలకు సంకెళ్ళు వేస్తున్నారని మాదిగ దండోరా, అఖిల భారత రైతుకూలీ సంఘం నాయకులు విమర్శించారు. ఆ సంఘాల ఆధ్వర్యంలో అనంతపురం - బళ్లారి రహదారిపై బుధవారం రాస్తారోకు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కర్నూలు జిల్లా రుద్రవరం గ్రామంలోని 14 మంది దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దండోరానాయకులు ఓ.పెద్దన్న, లక్ష్మన్న, పెన్నోబులం, అఖిల భారత రైతుకూలీ సంఘం నాయకులు ఈ.రాయుడు, పెద్దన్న, సంజప్ప, కాంగ్రెస్ మండల కన్వీనర్ శివరాంపేట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకోలో పాల్గొన్న నాయకులు

మట్కా నిర్వాహకులు అరెస్టు

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

మండల పరిధిలోని మణేసముద్రం వద్ద మట్కా నిర్వహిస్తున్న ముగ్గురిని అరెస్టుచేసినట్లు రూరల్ ఎస్ఐ శేఖర్ తెలిపారు. వారి వద్దనుంచి రూ.83,220 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బుధవారం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మట్కా నిర్వహణ ఎక్కువగా ఉందన్న సమాచారం అందుకొని ఎస్ఐ మస్తాన్‌తో పాటు మణేసముద్రం గ్రామంలో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో మట్కా నిర్వహిస్తున్న బాబ్‌జాన్, అలియాజ్ చికన్‌బాబా, ఇస్మాయిల్, ప్రసన్నను అరెస్టు చేసినట్లు తెలిపారు.

జన్మభూమి సరే... ఇప్పేరు చెరువుకు నీరెప్పుడు..?

ప్రజాశక్తి - కూడేరు

25 సంవత్సరాలుగా ఇప్పేరు చెరువుకు నీరిస్తామని ప్రజలను మభ్యపెడుతున్నారని, ఐదు సార్లు జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో వినతులు అధికారులకు ఇస్తూనే ఉన్నామని, కాని ఇంతవరకూ అడుగు ముందుకు పడలేదని ఇప్పేరు వైసిపి నాయకులు బి.మల్లికార్జున, వై.తిరుపతయ్య, బి.కేశవ్, ఎ.దానమిక, బాల ఎర్రప్ప, డి.రాజావలి అధికారులను ప్రశ్నించారు. బుధవారం ఇప్పేరు, కలగళ్ల గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో పలు సమస్యలపై ప్రజలు అధికారులను నిలదీశారు. మండలానికి మూలస్తంభం లాంటి ఇప్పేరు చెరువును అధికారులు పట్టించుకోకపోతే... ఎలా...? అని మండిపడ్డారు. ఇప్పేరు చెరువుకు నీరిచ్చే విషయమై నివేదికను జిల్లా అధికారులకు పంపుతామని తహశీల్దార్ వసంతలత నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అయ్యమ్మ, రాగే కిష్టప్ప, ఎంపిడిఓ లక్ష్మీనారాయణ, హౌసింగ్ ఒఇ డి.రామ్మూర్తితో పాటు ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలపై అధికారులకు నిలదీసిన నాయకులు



ఇప్పేరు గ్రామసభలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

ప్రజాశక్తి-ఎస్కేయూ

విశ్వవిద్యాలయంలో బిసి ఉద్యోగులు, విద్యార్థుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూల జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ఛాన్సలర్ కె.రాజగోపాల్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలంటే విద్య ఎంతో అవసరమని గుర్తించి విద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేసిన మొదటి మహిళ సావిత్రిబాయ్ పూలే అన్నారు.ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ హెచ్.లజపతిరాయ్, రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పుల్లారెడ్డి, అధ్యాపకులు ఎండి.బాబయ్య, బిసి ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణరావు, విద్యార్థి సంఘం నాయకులు జయపాల్‌యాదవ్, అక్కులప్ప, శివ, జయచంద్రారెడ్డి, వెంకటేష్‌యాదవ్, క్రాంతికిరణ్, హేమంత్, పులిరాజు, సురేంద్రనాయుడు, శీన తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆకుతోటపల్లి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాలు, బ్రెడ్డు పంపిణీ చేశారు.

ఎస్కేయూ బిఇడి కళాశాలలో : విశ్వవిద్యాలయంలో బిఇడి కళాశాలలో ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్ట్రార్ కె.సుధాకర్‌బాబు హాజరై మాట్లాడుతూ త్వరలో జ్యోతిరావుపూలే ఛారిటబుల్ కమిటీని రూపొందించి ట్రస్టు ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌ఓ బాలకృష్ణ, బిసి రిజర్వేషన్ పరిరక్షణ అధ్యక్షులు సాకె నరేష్, బిఇడి కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, బిసి విద్యార్థి సంఘం నాయకులు సురేష్, నాగార్జున, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పామిడిరూరల్: పట్టణంలోని 1వ వార్డు ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్‌లో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బెస్త నారాయణమూర్తి ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బాబావలి, మోదీన్, ఖలందర్, రాజా, పూలరఘు తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: మండలంలోని ఊటకల్లు పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కుళ్ళాయబాబు, ఉపాధ్యాయులు నాగరాజు, సంతోష్‌కుమార్‌పాల్, దేవి, విజయకుమార్ పాల్గొన్నారు.

వ్యక్తి దారుణహత్య

వజ్రాశక్తి-తాడిపత్రి రూరల్

తాడిపత్రి పెన్నా పాతబ్రిడ్జి సమీపంలో ఓ వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. సిపిఐ కాలనీకి చెందిన తలారి పశువుల రాజు అలియాస్ పందుల రాజు (32)ను గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం దారుణంగా హత్య చేశారు. రూరల్ సిఐ సురేంద్రనాథ్‌రెడ్డి, ఎస్ఐ రామక్రిష్ణారెడ్డి సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

వజ్రాశక్తి-శింగనమల

తన ద్విచక్రవాహనాన్ని పోలీసులు సీజ్ చేసారన్న కారణంతో శివపురం గ్రామానికి చెందిన సుధాకర్ బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికుల వివరాల మేరకు.. మండల పరిధిలోని శివపురం గ్రామంలో మూడు రోజుల క్రితం మట్కా ఆడుతున్న సుధాకర్‌పై ఎస్ఐ సుధాకర్ దాడులు నిర్వహించారు. మట్కా ఆడుతున్న ప్రదేశంలో సుధాకర్ ద్విచక్రవాహనం ఉండటంతో పోలీసులు సీజ్ చేశారు.సుధాకర్ తన ద్విచక్రవాహనాన్ని ఇవ్వాలని ఎస్ఐ సుధాకర్‌ను బుధవారం కోరగా ఆయన తిరస్కరించాడు. దీంతో మనస్తాపానికి గురైన సుధాకర్ పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు శింగనమల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, మెరుగైన వైద్య కోసం అనంతపురం తీసుకెళ్లారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-యల్లనూరు

మండలంలోని దంతలపల్లి గ్రామ సమీపంలోని రహదారిలో ఎస్ఐ గంగాధర్ ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. రికార్డులు సరిగ్గా లేని 14 వాహనాలకు రూ.1920 అపరాధ రుసుమును విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఎవ్వరైనా రోడ్డు నిబంధనలను ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



అనంతపురం

శాంతి : జవాన్, **సుధ :** మళ్లీరావా
గంగ : కుటుంబకథాచిత్రం, **గాయిత్రి :** సీత
గౌరి : సప్తగిరి ఎల్ఎల్‌బి, **గౌతమి :** ఉందా.. లేదా..
త్రివేణి : బెన్, **తరంగిణి :** జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్ **తేజస్విని :** ప్రేమపందెం, **నీలిమ :** గరుడవేగ,
ఎస్‌వి సినిమాక్స్ : ఆక్సిజన్

ధర్మవరం

రంగా సినీ సెంట్రల్ : హలో, ఎమ్‌సిఎ, టైగర్, జవాన్
లక్ష్మినారాయణ : సప్తగిరి ఎల్ఎల్‌బి
విజయలక్ష్మి : ఖాకీ , **లక్ష్మీచక్రవర్తి :** ఇంద్రసేన
వరలక్ష్మి : రంగీలా **సిద్ధార్థ :** జూలియట్ లవర్ఆఫ్ ఇడియట్

ముదిగుబ్బ

శివ : హలో, ఎంసిఎ

మొదటి పేజీ తరువాయి

ఉత్తేజభరితం... ఉత్సాహభరితం..

సంస్థ అధ్యక్షులు తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాచపాలెం మాట్లాడుతూ బళ్లారి రాఘవ ఒక గొప్ప నటుడే కాదు... మార్గదర్శకులని అని కొనియాడారు. నాటకాల్లో తాను నటించడమే కాకుండా కుటుంబ సభ్యులతోనూ నటింపజేసి అందరికీ మార్గదర్శకంగా నిలిచారు. బెర్నాడ్ షా వంటి వారే ఆయన నటను చూసి కొనియాడారని తెలిపారు. అటువంటి వారి పేరుతో సాగుతున్న ఈ ఉత్సవాలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగుతున్నాయన్నారు. గురజాడ, వేమన వంటి వారి కళా ప్రదర్శనలు ఈ ఉత్సవాలు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రామకృష్ణారెడ్డి, బిసి నాయకులు ఓబన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూర్యచంద్ర కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒ.నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

గురజాడ అడుగు జాడ

'గురుజాడ అడుగు జాడ' అంటూ పశ్చిమగోదావరి కళాకారులు చేసిన ప్రదర్శన అందరినీ ఆలోచింపజేసేదిగా ఉంది. దేశమంటే మట్టి కాదోయ్ అంటూ వారు చేసిన ప్రదర్శనను ప్రేక్షకులు ఆసక్తిగా తిలకించారు. విశాఖ రూరల్ కళాకారులు ప్రదర్శించిన దింసా నృత్యం అందరినీ ఆకట్టుకుంది. చిత్తూరు కళాకారులు ప్రదర్శించిన రాజు వెడలె..., డామిట్ కథ అడ్డం తిరిగింది వంటి వీధి నాటికలు అందరినీ ఆకర్షించాయి. వీటితోపాటు దేశభక్తి గీతాలకు కళాకారులు చేసిన నృత్యాలు యువతను ఉత్సాహపరిచాయి.

రుణమాఫీ కోసం పడిగాపులు

మూడవ విడత రూ.30 వేలు జమవ్వాల్సి ఉంది. ఇంత వరకు జమలేదు. అధికారులు, బ్యాంకర్ల చుట్టూ తిరుగుతూనే ఉన్నా. ఎప్పటికీ జమవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. త్వరలోనే డబ్బులు మీ ఖాతాకు జమవుతాయని అధికారులు చెబుతున్నారు. రెండు నెలలుగా బ్యాంకుల చుట్టూ తిరుగుతూనే ఉన్నా. లాభం లేకుండా ఉంది.

విడుదలప్పుడో..?

రామకృష్ణ మన్నీల గ్రామం అనంతపురం రూరల్

మూడవ విడత డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమవుతాయని ఎదురు చూస్తున్నాం. ఎప్పటికీ ఖాతాల్లో డబ్బులు జమవుతాయో తెలియకుండా ఉంది. వచ్చేస్తాయి అధికారులు చెబుతున్నారు. కాని ఖాతాల్లో మాత్రం పడటం లేదు. కారణం ఏమిటన్నది తెలియకుండా ఉంది.

వెంటనే జమ చేయాలి...

చంద్రశేఖర్‌రెడ్డి జిల్లా కార్యదర్శి ఎపి రైతు సంఘం

మూడవ విడత డబ్బులు కొంత మందికి జమైనాయి. మరికొంత మంది జమకావాల్సి ఉంది. ఎప్పటికి జమవుతాయో అధికారులే చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. వాస్తవానికి ఈ డబ్బులు గత ఏడాదే జమకావాలి. కాని ఇప్పటికి కాలేదు. నాలుగో విడత కూడా జమ చేయాలని తాము డిమాండ్ చేస్తున్నాం. ఎందుకంటే వరుస కరువులతో రైతులు ఇబ్బందులోనున్నారు. ఈ డబ్బులు జమవుతే ఆర్థికంగా రైతులకు కొంత ఊరట లభిస్తుంది.

నిరుద్యోగులకు దళారుల వల

నిరుద్యోగి ఇదే క్రమంలో మూడు లక్షల రూపాయలు చెల్లించినట్లు తెలుస్తున్నది. మూడు నెలలుగా డబ్బు చెల్లించి ఎదురుచూసినా ఇంత వరకు ఆ యువకుని ఎలాంటి సంకేతాలు లేవు. ఇప్పటికే కియా ప్రాంగణంలో పనులు నిర్వహించుతున్న రెండు కార్పోరేట్ సంస్థల ప్రతినిధులతో ఈ దళారులు బేరసారాలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది. అర్హత, నైపుణ్యం వుంటేనే ఉద్యోగాలు వస్తాయని ప్రచారం జరుగుతున్నా చీకట్లో ఈ దందాను నిర్వహించేందుకు దళారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

నిఘా ఉంచాలి...

కసాపురం ఆంజినేయులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

జిల్లా స్థాయి నాయకులు ఈ దందాపై దృష్టి సారించాలి. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్నా ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిపెట్టి నిరుద్యోగులకు న్యాయంచేయాలి.

అర్హులందరికీ న్యాయం చేస్తాం

నగర మేయరు స్వరూప

ప్రజాశక్తి- అనంతపురం సిటీ

నగరంలోని అర్హులందరికీ న్యాయం చేసేందుకే జన్మభూమి -మా ఊరు కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని నగర మేయర్ మదమంచి స్వరూప పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు బుధవారం నగరంలో 7, 15, 26వ డివిజన్లలో నిర్వహించిన సభలకు మేయర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాలను పార్టీలకు అతీతంగా అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని సూచించారు. చంద్రన్న ప్రభుత్వం ప్రజల సంక్షేమాభివృద్ధికై ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఎన్టీఆర్ వైద్యసేవ, చంద్రన్న భీమా, రేషన్ కార్డుల పంపిణీ, ఎన్టీఆర్ భరోసా, చంద్రన్న బీమా ఇలా దాదాపు 103 సంక్షేమ పథకాలను రూపొందించి విజయవంతంగా అమలు చేస్తోందన్నారు.

కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్‌పై చర్యలు తీసుకోండి : జెసి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా సొమ్ము చెల్లింపులో అవినీతికి కారుకులైన కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రాణి పై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల జెఎసి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా సంయుక్త కలెక్టర్ టికె.రమామణిని కలిసి వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్.వెంకటేష్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఉపేంద్ర, వైఎస్ఆర్‌టియు అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి, ఐఎన్‌టియుసి అమీర్ బాషా, తదితరులు హాజరై సమస్యపై వివరించారు. కార్మికుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేసిన కార్మిక చట్టాలు అమలు చేయాల్సిన జిల్లా స్థాయి అధికారిణి అవినీతికి ఆస్కారం కావడం అన్యాయంగా ఉందన్నారు. కార్మికులకు అండగా ఉండాల్సిన కమిషన్ పరిశ్రమ యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల విపత్తులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రయోజనాలను, భారీగా స్వాహా చేశారన్నారు. కార్మికులకు అందాల్సిన ప్రయోజనాలను సంబంధిత బాధిత కుటుంబాలకు అందకుండా దారి మళ్లించి, అక్రమాలు చేశారన్నారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రాణి పరిపాలన వైఫల్యం వల్ల రూ. 40 లక్షల దాకా దుర్వినియోగం అయిందన్నారు. ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికుల డబ్బులను స్వాధీనం చేసుకుని బాధితులకు అందించాలన్నారు. అవినీతిపై ఉన్నత స్థాయి అధికారులతో విచారణ జరిపి ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి చోటు చేసుకోకుండా అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రావతార్ స్పైసిన్ సంస్థలో 183 మంది కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. పోరాటంలో ఓ కార్మిక సంఘం నాయకుడు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడన్నారు. కార్మిక శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి దుస్థితి ఏర్పడిందన్నారు. కార్మిక శాఖ సేవలు పటిష్ట పరిచి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.

అసమానతలు లేని పార్టీ టిడిపి : ఎమ్మెల్యే ఉన్నం

ప్రజాశక్తి- బ్రహ్మసముద్రం

ప్రస్తుతం రాజకీయాలతీతంగా ఎలాంటి అసమానతలు లేని పార్టీ టిడిపి అని, అన్ని వర్గాల వారికి ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత కూడా టిడిపి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి పేర్కొన్నారు. బుధవారం బొమ్మగానిపల్లిలో జన్మభూమి కార్యక్రమాన్ని సర్పంచు తిమ్మప్పచౌదరి అధ్యక్షతన నిర్వహించగా, ఎమ్మెల్యేతో పాటు ఆర్డీఓ రామకృష్ణారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ పక్కీరప్ప, ఎంపిపి మంజుల, అడల్ట్ ఎగ్జిక్యేషన్ అధికారి రామప్పలు హాజరయ్యారు. ముందుగా గ్రామంలో వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోనే బొమ్మగానిపల్లి గ్రామ సర్పంచు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో జిల్లాలోనే ద్వితీయ స్థానంలో ఉండడం మనకు గర్వకారణమని అన్నారు. ప్రస్తుతం బొమ్మగానిపల్లి పంచాయతీకి అనేక అభివృద్ధి పనులు చేయించిన ఘనత సర్పంచుదేనని అన్నారు. రూ.2.85 కోట్లతో ముప్పులకుంట గ్రామ క్రాస్ నుంచి బొమ్మగానపల్లి వరకు ఐదు కిలోమీటర్ల మేర మెటల్ రోడ్డు, అంగన్‌వాడీకి నూతన భవనం, వాటర్‌ప్లాంట్, రూ.5 లక్షలతో సిసిరోడ్లు, రూ.8 లక్షలతో వాటర్‌షెడ్ పనులు, మండలంలో ఎక్కడా లేని విధంగా ఈ గ్రామ సర్పంచు ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం ప్రజల నుంచి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్లు రాయలమంజునాథ్, రాజశేఖరగౌడ, టిడిపి మండల కన్వీనర్ పాలబండ శ్రీరాములు, తాలూకా సమన్వయకర్త చిత్తప్ప, ఎస్ఐ రెహమాన్, ఇఒఆర్‌డి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో మళ్లీ అదే తీరు...

ప్రజాశక్తి- కణేకల్లు

ప్రచార ఆర్భాటంగా నాలుగు దఫాలుగా జరిగిన జన్మభూమి కార్యక్రమాలలో ప్రజలు రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు, రుణమాఫీలపై అర్జీలపై అర్జీలతో దరఖాస్తులు చేసుకున్నా సమస్యలకు పరిష్కార దొరకలేదు. దీంతో మళ్లీ అదే తీరును అవలంభిస్తున్న కార్యక్రమంపై ప్రజలు తీవ్ర ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహణకు పూనుకున్నా క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కార మార్గం చూపి జన్మభూమిగా జన్మభూమిపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం సొల్లాపురం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అధికారులను, ప్రజాప్రతినిధులను రైతులు, ప్రజలు పెద్దఎత్తున నిరసనతో నిలదీశారు. అరగంట సేపు కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. రెండువేల మంది రైతులకు ఇప్పటి వరకు మూడో విడతలో రుణమాఫీ కాక పోవడంతో, 50 మంది రైతులకు అసలే రుణమాఫీ కాక పోవడం ఏమిటని మా ఊరికి జన్మభూమి కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించేందుకు వచ్చారని రైతులు, పింఛన్‌దారులు పెద్దఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలకు పరిష్కారం చూపేంత వరకు కార్యక్రమాన్ని నిర్వహించకూడదని భీష్మించుకుని కూర్చున్నారు. పోలీసులు రంగ ప్రవేశంతో భీష్మించుకుని కూర్చున్న రైతులు ససేమిరా అన్నా లేవలేదు. ఎంపిడిఒ షేక్‌రేహానాబేగం ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం జగడాలు జరిగిన దానిపై ఎఒ సభా కార్యక్రమంలో నిలదీశారు. వెంటనే మండల రైతు సంఘం అధ్యక్షులు జయచంద్రారెడ్డి, ఎఒ వినోద్‌కుమార్‌ను ఎంపిడిఒ నిమ్మగల్లు సిండికేట్ బ్యాంకుకు ఘటనా స్థలం నుంచి పంపివేశారు. నిమ్మగల్లు సిండికేట్ బ్యాంకు మేనేజరు జోక్యం చేసుకుని వెంటనే రుణమాఫీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో రైతులు, ప్రజలు శాంతించారు. అనంతరం జన్మభూమి కార్యక్రమంలో సాఫీగా జరగడంతో వయస్సు మళ్లి వెంకట్రామిరెడ్డి తన పింఛన్‌ను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. జన్మభూమి కార్యక్రమంలోపై ఇటు సొల్లాపురంలోను, అటు హనకాహాల్‌లో తహశీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో కూడా అసంతృప్తి సెగలు అలుముకున్నాయి. ఈ కార్యక్రమాలలో వైస్ ఎంపిపి సుజాత, నాయకులు నాగార్జున, గోపాల్‌రెడ్డి, సిడిపిఒ పార్వతమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ శివకృష్ణారెడ్డి, వెలుగు ఎపిఎం సర్దానప్ప, ఉపాధిహామీ ఎపిఒ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమిలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

పేదలందరికీ సంక్షేమ ఫలాలు

మంత్రి కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి- రాయదుర్గం రూరల్

జన్మించిన శిశువు నుంచి వృద్ధాప్యంలో ఆసరా కల్పించే విధంగా ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందిస్తోందని మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల పరిధిలోని గ్రామదట్లలో బుధవారం సర్పంచు తిమ్మక్క అధ్యక్షతన జన్మభూమి -మాఊరు కార్యక్రమం నిర్వహించగా మంత్రి కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ కిషోరబాలికలు, గర్భిణులకు ప్రభుత్వం ఇంటి ఆడపడుచులు మాదిరిగా పౌష్టికాహారాలు అందిస్తూ గర్భిణులకు సీమంతాలు నిర్వహించి వారి సంతోషాల్లో ప్రభుత్వం పాలు పంచుకుంటోందన్నారు. రూ.2,450 కోట్ల రుణమాఫీ చేసి చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. గ్రామీణ స్థాయిలో అందరికి సంక్షేమ ఫలాలు అందే విధంగా ఈ జన్మభూమి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపడుతున్నారన్నారు. రాబోవు రోజుల్లో మరిన్నీ సంక్షేమ పథకాలు అమలు చేసి ఈ ప్రభుత్వం పేదల పక్షపాతిగా నిలుస్తోందన్నారు. సంక్రాంతి పండుగను ఆర్థిక అసమానతలు లేకుండా సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రతి కార్డుదారునికి సంక్రాంతి కానుకలను అందజేస్తోందన్నారు. ఆర్థికంగా ప్రభుత్వానికి అనేక లోటుపాట్లు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పని చేస్తున్నారన్నారు. పది వేల మందికి గృహాలు నిర్మించి యజమానులుగా చేసేలా చంద్రబాబు తనకు గ్రామీణ గృహనిర్మాణ శాఖను కేటాయించారన్నారు. అధికారులు పూర్తిస్థాయిలోపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందే సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భారతి, హౌసింగ్ పిడి సెల్వరాజ్, తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఒ శ్రీనివాసులు, ఎంఇఒ నాగమణి, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ శ్రీనివాసులు, జెఇ నందకిషోర్, ఇరిగేషన్ జెఇ గీతాలక్ష్మి, అటవీశాఖ బీట్ఆఫీసర్ రామకృష్ణ, టిడిపి నాయకులు హనుమంతు, సోమశేఖర్, వీరేష్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.



గామదట్ల జన్మభూమిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

తల్లిదండ్రులు మందలించారని విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి- రాయదుర్గం

తల్లిదండ్రులు మందలించారని మనస్తాపం చెంది విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గుమ్మగట్ట మండలం చెరువుదొడ్డి గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగింది. తెలిసిన సమాచారం మేరకు... గ్రామానికి చెందిన గోవిందప్ప, నింగమ్మల కుమార్తె శ్రావణి (16) రాయదుర్గంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. విద్యార్థిని బుధవారం మధ్యాహ్నం ఇంట్లో పని చేయమని తల్లిదండ్రులు మందలించారని మనస్తాపం చెంది ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన : జ్యోతి

ప్రజాశక్తి- రాయదుర్గం

ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన అందించేందుకే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాయదుర్గం పురపాలక సంఘం అధ్యక్షురాలు ముదిగల్లు జ్యోతి చెప్పారు. బుధవారం రాయదుర్గంలోని 3,4,5,6వ ఎన్నికల వార్డులలో వార్డు సభ్యులు కృష్ణవేణి, ప్రశాంతి, మహబూబ్‌బాషా, రాజశేఖర్‌ల అధ్యక్షతన జరిగిన వార్డు సభలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు ఆయా వార్డులలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు జన్మభూమి వార్డు సభలలో పాల్గొని ప్రజలకు సంబంధించిన వివిధ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ప్రజాసేవ చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ జన్మభూమి సభల్లో భాగస్వాములు కావాలని, సమస్యలు ఇక్కడే పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. రేషన్‌కార్డులు, గృహ నిర్మాణం, పింఛన్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు, చంద్రన్నబీమా, కొళాయి కనెక్షన్, ఇంటి పన్ను, పొదుపు సంఘాల రుణం మంజూరు మొదలైనవి సేవలు సభల్లో పొందవచ్చునన్నారు. అంతేకాక మహిళా సంఘాల బలోపేతానికై స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను మెప్మా బజారులో విక్రయిస్తున్నట్లు చెప్పారు. బుధవారం జరిగిన గ్రామసభల్లో టివి ద్వారా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు వినిపించారు. అదే విధంగా జన్మభూమి ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ, వైస్ చైర్మన్ వెంకటేశులు, వార్డు సభ్యులు పురుషోత్తం, సంపత్‌కుమారి, గురమ్మ, సుమలత, వెంకటేశులు, హనుమంతు, ఎం.నాగరాజు, టిడిపి పట్టణాధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి షబ్బీర్‌లు పాల్గొన్నారు.

'మరుగుదొడ్లు నిర్మించుకోకుంటే పింఛను కట్'

బ్రహ్మసముద్రం : ప్రస్తుతం లబ్ధిదారులకు మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకున్న వారికి మాత్రమే పింఛను అందజేస్తున్నట్లు పంచాయతీ ఐహెచ్ఎల్ స్పెషల్ ఆఫీసర్ ఓబుళపతి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎస్.కొండాపురం గ్రామంలో పింఛన్లు పంచే సమయంలో అక్కడికి చేరుకున్నారు. పంచాయతీ కార్యదర్శి నందిని పింఛన్ల పంపిణీ చేపడుతున్నారు. అయితే గ్రామాలలో వ్యక్తిగత మరుగుదొడ్డి మంజూరై పూర్తి స్థాయిలో నిర్మించుకున్న వారికి మాత్రమే పింఛన్లు అందించాలని ఆయన ఆదేశించారు. దీనిపై వాదోపవాదాలు జరిగినా స్పెషల్ ఆఫీసర్ ఒప్పుకోలేదు. ప్రస్తుతం లబ్ధిదారులకు పింఛను మాత్రమే కట్ చేస్తున్నట్లు, రాబోవు రోజుల్లో ప్రభుత్వం నుంచి అందే నిత్యావసర సరుకులు, ఉపాధిహామీ బిల్లులు, కరెంట్ బిల్లులు, పింఛన్, స్వయం సహాయక సంఘాల రుణాలు ప్రతి ఒక్కటి నిలిపి వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు రామన్న, మహిళా సంఘాల అధ్యక్షులు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

ప్రజాశక్తి- బ్రహ్మసముద్రం

విద్యాకాంతి, చదువుల తల్లి, ఆశాజ్యోతి సావిత్రిబాయ్‌పూలే 186వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం స్థానిక ఎమ్మార్సీ కేంద్రంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మొదటగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జడ్పీ హెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున మాట్లాడుతూ మన దేశంలో కులాలకు అతీతంగా చదువును అందించిన పూలే దంపతుల త్యాగం, ధైర్యం, పట్టుదల, సహేబావం ప్రశంసనీయమని అన్నారు. ఈ రోజు ఇంత మంది మహిళలు, సూద్రులు విద్యను అభ్యసిస్తున్నారంటే, ఉద్యోగాలు చేస్తున్నారంటే దానికి కారణం పూలే దంపతుల కారణమన్నారు. నేడు ఇంత మందికి మహిళ విద్యకు మైలు రాయిగా నిలిచిన పూలే దంపతుల త్యాగఫలం చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయురాలు రుషేంద్రమణిని దుశ్శాలువాలతోఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, రామ్మోహన్, యుటిఎఫ్ మండల శాఖ గౌరవాధ్యక్షులు రాజన్న, ఉపాధ్యాయులు హరినారాయణ, రాజేశ్వరి, శ్రావణి, తులసి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని 'జన్మభూమి' ఎందుకు..?



బెలుగుప్పలో సమస్యలపై అర్జీవోను నిలదీస్తున్న వైఎస్సార్‌సిపి నాయకులు, గ్రామస్తులు

ప్రజాశక్తి- బెలుగుప్ప

గత నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో ఇచ్చిన అర్జీలకే గతిలేదని, ఇక ఐదో జన్మభూమి నిర్వహించేందుకు తమరు ఎందుకొచ్చారని అధికారులను గ్రామస్తులు నిలదీసిన సంఘటన బెలుగుప్ప మండలం దుద్దేకుంట గ్రామ జన్మభూమి కార్యక్రమంలో బుధవారం చోటు చేసుకుంది. అంకంపల్లి, దుద్దేకుంట సర్పంచులు శోభారాణి, ఎర్రిస్వామి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పరిషత్తు వైస్ ఛైర్‌పర్సన్ సుభాషిణమ్మ, ఆర్డీవో మలోలా, టిడిపి రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వరనాయుడులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంకంపల్లి గ్రామంలో కార్యక్రమం సాఫీగా జరిగింది. అయితే దుద్దేకుంట గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మాత్రం వైఎస్ఆర్‌సిపి నాయకులు, గ్రామస్తులు పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. అనంతరం ప్రజలు వారి సమస్యలను కార్యక్రమంలో విన్నవించారు. ఈ కార్యక్రమాలలో డిఎస్‌ఒ శివరాంప్రసాద్, ఎఎస్‌ఒ శోభారాణి, తహశీల్దార్ వెంకటాచలపతి, సిఎన్‌డిటి బాలమ్మ, ఎస్ఐ నాగస్వామి, టిడిపి మండ లకన్వీనర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ రూరల్‌లో...

గ్రామాలలో నెలకొన్న ప్రజాసమస్యలను పట్టించుకోని జన్మభూమి–మాఊరు గ్రామ సభలను రద్దు చేయాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి రంగారెడ్డితో కలిసి గ్రామ ప్రజలు సభకు హాజరైన అధికారులను నిలదీశారు. బుధవారం మెరమెట్ల గ్రామంలో జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, పారిశుధ్యం పూర్తిగా లోపించిందని అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారిని హిమశైల, ఎంపిడిఒ శివకుమార్, ఎఒ శ్యాంసుందర్‌రెడ్డి, ఉరవకొండ ఎంపిపి సుంకురత్నమ్మ, విడపనకలు ఎంపిపి ప్రతాప్‌నాయుడు, మోపిడి గోవిందు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పిలో...

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యాలయాల్లో సమస్యలు విన్నవించుకునేందుకు సభల నుంచి గెంటేయండని చెప్పడం ఏమిటని ప్రజాప్రతినిధుల తీరుపై వైఎస్ఆర్‌సిపి నాయకులు లింగప్ప, గవ్వప్ప, రామిరెడ్డి, నరసింహులు, వెంకటేశులు, తూముకుంట తిమ్మరాజులు, గంగాధర తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. జన్మభూమి కార్యక్రమాన్ని మండల పరిధిలోని తెనగల్లు, తూముకుంట గ్రామాలలో సర్పంచులు కృష్ణవేణి, చంద్రప్రభల ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగింది. కళ్యాణదుర్గం ఆర్డీఓ రామకృష్ణారెడ్డి, జడ్పీటీసీ మల్లికార్జున, ఎంపిపి దీనమ్మ, తహశీల్దార్ రమేషన్, ఇన్‌చార్జీ ఎంపిడిఒ ఆరాధ్యులు హాజరయ్యారు.



అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైసిపి నాయకులు

ఆర్థిక సాయం పంపిణీ

ప్రజాశక్తి- బెలుగుప్ప

బెలుగుప్ప మండలానికి చెందిన అనిత అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. దీంతో ఆమె కుటుంబానికి చంద్రన్న బీమా కింద రూ.2 లక్షలు మంజూరు కాగా, తక్షణ సహాయం కింద దహన సంస్కారాల కోసం రూ.5వేలను అందించారు. బుధవారం బీమామిత్ర ఎర్రమ్మ, సర్పంచు రామేశ్వరరెడ్డి, ఎంపిటిసి కంచిరాముడులు మృతురాలి తల్లి అక్కమ్మకు బుధవారం అందజేశారు. మిగిలిన మొత్తాన్ని త్వరలోనే బ్యాంకు ఖాతాలోకి జమ చేస్తామన్నారు.

నేడు గెనిగెరకు మంత్రి రాక

ప్రజాశక్తి- కణేకల్లు

మండల పరిధిలోని గెనిగెర గ్రామంలో జన్మభూమి మాఊరు కార్యక్రమం గురువారం నిర్వహిస్తున్న సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే, మంత్రి కాలవ శ్రీనివాసులు హాజరవుతున్నట్లు ఎంపిడిఒ రెహెనాబేగం, తహశీల్దార్ వాణిశ్రీలు పేర్కొన్నారు. దీంతో పెద్దఎత్తున ప్రజలు కార్యక్రమానికి హాజరై సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఉలువవామి దగ్ధం

ప్రజాశక్తి- కుందుర్పి

అగ్ని ప్రమాదానికి గురై ఉలువవామి దగ్ధమైన సంఘటన మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు... హరిజన కిష్టప్ప, నీలమ్మలు మూడెకరాలలో ఉలువ పంటను సాగు చేసి, పంట చేతికొచ్చి తరువాత నూర్పిడి చేసి కాలనీకి కొంత సమీపంలో వామిగా వేశారు. అర్ధరాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారన్నారు. అది గమనించిన కాలనీవాసులు, గ్రామస్తులు అక్కడికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకపోయింది. వామి పూర్తిగా కాలి పోవడంతో సుమారు రూ.50వేల వరకు ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు వాపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి- రాయదుర్గం

రాయదుర్గం పట్టణంలోని గొందిబావి వీధిలో అగ్నిమాపక దళం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించింది. అగ్నిమాపక దళ అధికారి ఎస్.హెచ్.బి.ఖాద్రీ ఆధ్వర్యంలో సిబ్బంది సిలెండర్ల నుండి గ్యాస్‌లీకై మంటలు అంటుకున్నప్పుడు వాటిని ఏ విధంగా ఆర్పాలో ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితో పాటు స్థానిక మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- బెలుగుప్ప

యుటిఎఫ్ ఉపాధ్యాయ యూనియన్‌కు సంబంధించిన 2018 క్యాలెండర్, డైరీలను బుధవారం ప్రారంభించారు. యుటిఎఫ్ శాఖ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు నూతన క్యాలెండర్లు, డైరీలు విడుదల చేసి ఆశాఖ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ మండల అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి మనోహర్, గౌరవాధ్యక్షులు నాగరాజు, జిల్లా కౌన్సిలర్లు అర్జున్, వెంకటేష్, అనిల్, శంకర్‌రెడ్డి, జి.నాగరాజు, ప్రభావతి, వెంకటరాముడు, మమత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
గురువారం 4 జనవరి 2018

నడిపించే మనోనేత్రం





◆ చుక్కల భాషే వారికి చుక్కాని.!

◆ చూపులేని వారికి బాసటగా బ్రెయిలీ లిపి

◆ నేడు లూయిబ్రెయిలీ జయంతి

సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నారు పెద్దలు. జీవన ప్రయాణంలో కళ్లకున్న ప్రాముఖ్యత అంతా ఇంత కాదు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న కళ్లు కొందరికి వివిధ కారణాలతో దూరం అవుతున్నాయి. అనారోగ్య సమస్యలతో కొందరు పుట్టుకతోనే గుడ్డివాళ్లగా జన్మిస్తున్నారు. ఇలాంటి వారి జీవన పోరాటం చిన్నతనం నుంచి కష్టాల నడుమ సాగుతోంది. అయితే ఇలాంటి వారికి బాసటగా బ్రెయిలీ లిపి నిలుస్తోంది. చూపులేకున్న మనోనేత్రం ద్వారా ఈ చుక్కల భాషతో వారు అభివృద్ధి సాధించేందుకు వీలుగా ఉంది. అభివృద్ధికి అంధత్వం అడ్డుకాదని పట్టుదదల, సాధనతో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని నిరూపిస్తున్నారు. వీరి సంకల్పానికి బ్రెయిలీ లిపి తోడవుతోంది. అంధుల కోసం ప్రత్యేకమైన లిపిని కనుగొన్న మహనీయుడు లూయిబ్రెయిలీ. ఆయన చూపిన చుక్కల లిపి ద్వారానే నేడు అంధులు విద్యాభ్యాసం చేయగలుగుతున్నారు. అంధుల అక్షర ప్రదాత లూయిబ్రెయిలీ జన్మదినం జనవరి 4వ తేదీ సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక కథనం.

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్, బుక్కరాయసముద్రం.



లూయి బ్రెయిలీ 1809 జనవరి 4న ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌కు 20 కిలోమీటర్ల దూరంలోని క్రూవె అనే గ్రామంలో జన్మించారు. మూడు సంవత్సరాల వయస్సులోనే ఆయన కంటి చూపును కోల్పోయారు. చూపులేకపోయినాయ గ్రామంలోని పాఠశాలకు వెళ్లి చదువుకున్నాడు. కంటి చూపులేని లూయిని తండ్రి చిన్నచిన్న మేకులను చెక్కలపై అక్షరాల ఆకారంలో పేర్చేవాడు. ఈ మేకులను వేళ్లతో తడముతూ లూయి అక్షరాలు నేర్చుకోవడం ప్రారంభించారు. ఆ తర్వాత వంటీస్ హవే అనే వ్యక్తి ప్రపంచంలోనే మొట్టమెదటి అంధుల ప్రత్యేక పాఠశాలను ప్యారిస్‌లో స్థాపించడంతో లూయి బ్రెయిలీ అందులో చేరారు. అక్షరాలను చేతితో తడిమి గుర్తుపట్టేలా ఈ పాఠశాలలో అవకాశం ఉండేది. ఈ విధానాన్ని లైవ్‌టైప్ అని పిలుస్తుండేవారు. విద్యార్థిగా ఉపాధ్యాయునిగా నియామకమైన అంధులు చదవగల, రాయగల ప్రత్యేక లిపి కోసం కష్టపడ్డారు. పదవీ విరమణ చేసిన చార్లెస్ బార్బియర్ రూపొం దించిన 12 చుక్కల లిపి మరీ పెద్దగా ఉండి చేతి వేళ్ల మొనలతో తడిమి చూడడం కష్టం కావడంతో కొత్త లిపి కోసం యత్నించారు. 12 చుక్కలను ఆరు చుక్కలకు కుదిరంచారు. మొత్తానికి 1832లో బ్రెయిలీ కొత్త లిపిని తయారు చేశారు. దీనికి అధికారిక గుర్తింపు కోసం ఎంతో కష్టపడిన బ్రెయిలీ 1852లో మృతి చెందారు. ఆయన మృతి చెందిన వందేళ్లకు ఫ్రాన్స్ దేశం అధికారిక లిపిగా గుర్తించిది. ప్రపంచడంలోని అన్ని దేశాలలో ప్రస్తుతం బ్రెయిలీ లిపినే ఉపయోగిస్తున్నారు.

పదేళ్ల తర్వాత రాష్ట్రానికి

మన దేశంలో 1939లో ఈ లిపి పంజాబ్‌లో ప్రారంభమైన పదేళ్ల తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చింది. ఆ తరువాత కాలక్రమంలో దాదాపు అన్ని జిల్లాల్లోనూ అంధ బాలికల రెసిడెన్సియల్ స్కూళ్లను ఏర్పాటు చేసి 1వ తరగతి నుంచి పదో తరగతి వరకు బ్రెయిలీ లిపి ద్వారానే విద్యను నేర్పుతున్నారు. బ్రెయిలీ ద్వారా యూనివర్సిటీ స్థాయిలో ఉన్నత చదువుల చదువున్న వారూ ఉన్నారు. బ్రెయిలీ లిపిని ఎడమ నుంచి కుడికి చదువుతారు. రాసేప్పుడు కుడి నుంచి ఎడమకు రాస్తారు. ఈ లిపి ద్వారా కంప్యూటర్, సంగీతం, నృత్యం, ఆటలు, పాటలనూ నేర్చుకుంటున్నారు.

లిపి నేర్చుకునేదిలా..

బ్రెయిలీ లిపిని నేర్చుకోవడానికి రెండు వరుసల్లో ఆరు చుక్కలు పొందుపరుస్తారు. చుక్కల ఆధారంగా అక్షరాలను గుర్తిస్తారు. ఇది తెలుగు ఇంగ్లీష్‌లో చేతి వెళక్లను సమానాకారంతో చదువుతారు. ఉపాధ్యాయుల సహకారంతో ఈ లిపిని నేర్చుకోవడం సులభతరంగా ఉంటుంది.



కురుకుంట ఆశ్రమంలో ఉన్న అంధ మహిళలు

అనుకున్నది సాధిస్తా..

కళ్లులేకపోయినా అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్న పట్టుదల ఉంది. అందుకోసమే బ్రెయిలీ లిపి ద్వారా కష్టపడి చదువుతున్నా. 1వ తరగతి నుంచే దీనిని నేర్చుకున్నా. ప్రభుత్వం బ్రెయిలీ లిపిని గుర్తించడం సంతోషకరం. ప్రస్తుతం వేగంగా చదవగలను, రాయగలను. ఈ లిపి ద్వారా అందధులకు ఎంతో ప్రయోజనకరం. ఈ లిపి లేకపోతే చదువునేర్చుకునే అవకాశమే లేదు. బాగా చదువుకుని అంధులనే వ్యత్యాసం లేకుండా సమానత్వంతో మెలగాలనే ఉద్దేశంతో కష్టపడి చదువుతున్నా.

జి.శ్రావణి,
పత్తికుంటపల్లి గ్రామం, సోమందేపల్లి మండలం.

నేడు ఆర్డీటీలో అంధుల దినోత్సవం

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఆర్‌డిటి కార్యాలయంలో గురువారం అంధుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సిస్టర్ మిల్లి తెలిపారు. ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ కార్యక్రమాలను నిర్వహించేలా ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు.

అంధులకు బాసటగా లక్ష్మినారాయణ



కురుకుంటలోని అంధ మహిళల ఆశ్రమం

కళ్లులేని బాలికల్లో ఆత్మస్థైర్యం నింపి వారికి చదువు నేర్పించేందుకు ఓ వ్యక్తి నడుం బిగించాడు. తాను గుడ్డివాడిగా పడిన కష్టాన్ని గుర్తించి, ఇతరులు ఆ ఇబ్బందులు పడకూడదని భావించి ఓ ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారు. అందులో అంధ బాలికలు, మహిళలకు చదువు నేర్పుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తు ముందుకు సాగుతున్నాడు లక్ష్మినారాయణ. అనంతపురం రూరల్ పరిధిలోని కురుకుంట గ్రామం వద్ద మహిళా అంధ ఆశ్రమ పాఠశాలను ఈయన స్థాపించారు. ఇందులో 30 మంది కళ్లులేని వారు బ్రెయిలీ లిపి ద్వారా చదువుకుంటున్నారు. వారి అభివృద్ధికి లక్ష్మినారాయణ అనునిత్యం పాటు పడుతున్నాడు. తాడిపత్రి మండలం నందలపాడు గ్రామానికి చెందిన లక్ష్మినారాయణ వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. ఈయన ఏడాది పిల్లాడిగా ఉన్న సమయంలో తట్టుపోయటంతో ఒక కన్ను, ఐదు సంవత్సరాల వయస్సులో బాణం కర్రపుల్ల పొడుచుకుని మరో కన్నును కోల్పోయాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఆయన కడప జిల్లాలోని అంధుల పాఠశాలలలో పదవ తరగతి వరకు చదువుకున్నారు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్‌లోని బ్లైండ్ కళాశాలలో, డిగ్రీ నిజాం కళాశాలలో పూర్తి చేశారు. చదువుతున్న కాలంలో తాను అనుభవించిన ఇబ్బందులను గుర్తు చేసుకున్న లక్ష్మినారాయణ వాటిని తీపి జ్ఞాపకాలుగా మార్చుకున్నారు.

చూపులేని మహిళల కోసం ఆశ్రమం ఏర్పాటు

ఉన్నత ఆశయంతో అడుగులు వేసిన లక్ష్మినారాయణ 1985లో ఉపాధ్యాయ ఉద్యోగాన్ని పొందాడు. తాడిపత్రి బి.కొత్తూరులో బ్లైండ్ కోటాలో ఉద్యోగం లభించింది. ఆ తరువాత తాడిమర్రి ప్రాంతంలో 12 సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించారు. 1998లో అనంతపురం రూరల్ ప్రాంతంలోని కురుగుంట మెయిన్ ఎలిమెంటరీ పాఠశాలకు బదిలీపై వచ్చారు. పని చేసిన చోట చూపు లేని పిల్లలను చేరదీసి బడిలో చేర్పించేవారు. వారికి అవసరమైన శిక్షణను అందించటంతో పాటు వచ్చే జీతంలో అంధవిద్యార్థులకు చేయూతనివ్వడం ఆయనకు అలవాటు. అంధత్వంతో బాధపడుతున్న వారికి సేవ చేయాలన్న ఆశ ఆయన్ను మరింత ముందుకు నడిపింది. ఈ నేపథ్యంలో 2006లో డిజేబుల్డ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్‌ను ప్రారంభించారు. అందులో భాగంగా కురుకుంట వద్ద అంధ మహిళా ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారు. నాటి నుంచి నేటి వరకు ఆయన ఈ పాఠశాలను నిర్వహిస్తూ చూపులేని వారికి జీవితాలను ప్రసాదిస్తున్నారు.



అంధుల అభివృద్ధికి కృషి



నిస్వార్థంగా అంధులకు సేవ చేయాలనేది నా సంకల్పం. అందుకోసమే ఆశ్రమాన్ని నెలకొల్పాను. ప్రభుత్వం సాధారణంగా 15 సంవత్సరాలలోపు వారికి సంక్షేమ పథకాల ద్వారా శిక్షణను అందిస్తుంది. తమ ఆశ్రమంలో ఎలాంటి వయసు నిమిత్తం లేకుండా శిక్షణ ఇస్తున్నాం. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న తనకు చదువు విలువ తెలుసు. చదువు గొప్పతనం తెలుసు. చదువుతో పాటు తమ ఆశ్రమంలోని విద్యార్థులు కబడ్డీ వంటి క్రీడల్లో రాణించారు. నాలుగు మెడల్స్‌ను సాధించారు. ఆశ్రమంలో చదువుకున్న వారికి చాలా మందికి ఉద్యోగాలు వచ్చాయి. పది మందికి ఉద్యోగాలు వచ్చాయనే సంతృప్తి నన్ను మరింత ముందుకు నడిపిస్తోంది. దాతలు, ప్రభుత్వ సాయం అందిస్తే మరింత మంది అంధులకు సేవలను అందిస్తాను.

లక్ష్మినారాయణ.
అంధ మహిళా ఆశ్రమ పాఠశాల నిర్వాహకుడు.
కురుకుంట.



ఎల్‌కెపి నుంచి ర్యాలీని ప్రారంభిస్తున్న ఆహ్వాన సంఘం అధ్యక్షులు



కళాకారుల డప్పు నృత్యాలు



విశాఖపట్నం కళాకారుల ర్యాలీ

ఆలోచింపజేసిన ప్రదర్శనలు

ప్రజానాట్యమండలి 9వ రాష్ట్ర మహాసభలు అనంతపురం నగరంలోని లలిత కళాపరిషత్‌లో జరుగుతున్నాయి. బుధవారం రెండవ రోజు ప్రతినిధుల సభ జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం ప్రతినిధుల సభ అనంతరం సాయంత్రం కళకారుల ప్రదర్శన అనంతపురం నగరంలో సాగింది. లలిత కళా పరిషత్ నుంచి టవర్‌క్లాక్ మీదుగా ఆర్ట్సు కళాశాల మైదానం వరకు సాగింది. ఆర్ట్సు కళాశాల మైదానంలో ప్రదర్శనలు సాగాయి. కళాకారులు వివిధ అంశాలపై నిర్వహించిన ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేశాయి.

ప్రజాశక్తి-అనంతపురం సిటీ



గురజాడ గొప్ప తనాన్ని వివరిస్తూ..



ర్యాలీలో నృత్యం చేస్తున్న కళాకారులు



మతోన్మాద దాడులపై నాటిక...



మహిళలపై దాడులను చాటి చెప్పేలా ప్రదర్శన...





ఎల్‌కెపిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు



సర్వమత సమానత్వాన్ని చాటుతూ..



మాట్లాడుతున్న జి.ఓబులు



డప్పు కళాకారుల ప్రదర్శన

జన్మభూమి కమిటీ సభ్యుల చేతుల్లో కీలుబొమ్మల్లా మారుతారా.?



అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

అధికారులపై గ్రామస్తుల ఆగ్రహం

ప్రజాశక్తి -రాప్తాడు

జన్మభూమి కమిటీ సభ్యుల చేతుల్లో కీలు బొమ్మల్లా మారి అర్హులకు ప్రభుత్వ పథకాలు అందకుండా చేస్తారాని మండల పరిధిలోని జి.కొత్తపల్లి గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని జి.కొత్తపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచు మోహన్‌రెడ్డి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాగానే గ్రామస్తులు పింఛన్లు, రేషన్‌కార్డులపై అధికారులను నిలదీశారు. తమకు న్యాయం జరిగిన తర్వాతే జన్మభూమి కార్యక్రమాన్ని కొనసాగించుకోవాలని గ్రామస్తులు అధికారులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వారం రోజుల క్రితం ఎంపిడిఒ జల్లా శ్రీనివాసులుకు వికలాంగులు, వితంతువుల పింఛన్ల కోసం అర్జీలు ఇచ్చామన్నారు. ఆ సమయంలో జన్మభూమి కార్యక్రమంలో పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ హాజరు కాకుండా వేరే అధికారులు రావడం ఏమిటన్నారు. పింఛన్ల కోసం పదుల సార్లు అర్జీలు ఇచ్చినా మంజూరు కావడం లేదన్నారు. ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు జన్మభూమిని ఎందుకు నిర్వహించాలని ప్రశ్నించారు. ఎంపిడిఒ వచ్చిన తర్వాతనే కార్యక్రమం నిర్వహించాలని గ్రామస్తులు సమావేశంలో ఆందోళన చేపట్టారు. దీంతో అక్కడున్న అధికారులు ఫోన్లో ఎంపిడిఒను సంప్రదించారు. వెంటనే ఆయన గ్రామానికి చేరుకున్నారు. దరఖాస్తు చేసుకున్న అర్జీలను పరిశీలిస్తున్నామని, జన్మభూమి కమిటీ సభ్యుల చేత లబ్దిదారులను ఎంపిక చేస్తామని ఎంపిడిఒ చెప్పారు. జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికే పింఛన్లు ఇస్తామని చెప్పడంతో గ్రామస్తులు మరోసారి ఆగ్రహానికి లోనయ్యారు. అధికారులు మీరా.. జన్మభూమి కమిటీ సభ్యులా అంటూ నిలదీశారు. జన్మభూమి కమిటీ సభ్యుల చేతుల్లో అధికారులు కీలుబొమ్మలు కావడం సరికాదన్నారు. ఈ సమయంలో ఎంపిడిఒ, గ్రామస్తుల మధ్య వాగ్వాదం జరిగింది. స్థానిక ప్రజాప్రతినిధులు కలుగజేసుకుని ఇద్దరికి సర్ది చెప్పారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను వర్తింపజేస్తామని అధికారులు హామీ ఇచ్చిన అనంతరం సమావేశాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగభూషణం, ఎపిఎం చెన్నకేశవులు, హౌసింగ్ ఎఇ వెంకటేశ్వర్లు, ఎపిఒ గోపాల్, గాండ్లపర్తి సర్పంచు శకుంతలమ్మ, గోళ్ల సూర్యనారాయణ, పరంధామ, సత్యమయ్య, మండల టిడిపి కన్వీనర్ ఎర్రగుంట నారాయణస్వామి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఇంద్రశేఖర్, ఉపసర్పంచు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న అధికారులు

చంద్రన్న సంక్రాంతి సరుకులు పంపిణీ

మండల పరిధిలోని జి.కొత్తపల్లి గ్రామంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను తహశీల్దార్ నాగభూషణం, సిఎస్‌డిటి శారద బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంటు నరేష్, సత్యప్ప, ఆర్ఐ కుళ్లాయప్ప, విఆర్ఒ శ్రీనివాసులు, మోహనప్ప, టెక్నికల్ అసిస్టెంటు ఆశ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుడు ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుడు సుబ్రమణ్యం

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

అప్పుల బాధ తాళలేక చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలోని శారదానగర్‌లో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని శారదానగర్‌కు చెందిన బాల సుబ్రమణ్యం(23) మగ్గం నేసుకుని జీవనం సాగించేవాడు. ఇటీవలే ఈ యువకుని తండ్రి మృత్యువాత పడ్డాడు. అప్పటి నుంచి కుటుంబాన్ని తానే చూసుకునేవాడు. కొంతకాలంగా చీరలకు గిట్టుబాటు ధరలు లభించక పోవడంతో కుటుంబ పోషణ నిమిత్తం రూ.3 లక్షల వరకు అప్పులు చేశాడు. వీటిని తీర్చే మార్గం లేక నిత్యం మనోవేదనకు గురయ్యేవాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకుని మరణించాడు. ఘటనా స్థలాన్ని జమేదార్ నూర్ మహమ్మద్ పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ఒప్పంద విద్యుత్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి -రామగిరి

సమస్యల పరిష్కారం కోరుతూ విద్యుత్ ఒప్పంద కార్మికులు నల్ల బ్యాడ్జీలను ధరించి బుధవారం స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. జనవరి 27వ తేదీలోపు సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఒప్పంద కార్మికులందరూ సమ్మెలోకి వెళ్లనున్నట్లు హెచ్చరించారు. తెలంగాణలో సమాన వేతనం ఇస్తున్నారని చెప్పారు. ప్రమాదం జరిగితే రూ.20 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, బాలు, మురళీ, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

ప్రమాదాల నివారణపై పట్టణ సమీపంలో బత్తలపల్లి రోడ్డు పెట్రోల్ బంకు వద్ద అగ్నిమాపక అధికారి రాజగోపాల్‌రెడ్డి, సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. పెట్రోల్ వేయించుకునే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడరాదన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది హుస్సేన్ పీరా, అక్కులప్ప, వెంకటేశ్వర నాయుడు, అక్బర్ బాషా, విశ్వనాథ్, లచ్చి పాల్గొన్నారు.

గ్రామాల్లో జన్మభూమి

ప్రజాశక్తి -చెన్నేకొత్తపల్లి

మండల పరిధిలోని ప్యాదిండి, నాగసముద్రం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి శ్రీరామమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్యాదిండి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి చందమూరి విజయ్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు.

ముదిగుబ్బలో..

మండల పరిధిలోని మలకవేముల, సానేవారిపల్లి, కొడరాళ్లపల్లి గ్రామాలలో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించినట్లు స్పెషలాఫీసర్ వెంకటరమణ, ఎంపిడిఒ మల్లికార్జున, తహశీల్దార్ మాదవరెడ్డి, ఇఒఆర్‌డి బోయేజ్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు ఏవైనా ఉంటే ప్రజలు జన్మభూమిలో అధికారులకు అర్జీలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయాధికారి మల్లేష్‌కుమార్, ఎంఇఒ సుధాకర్ నాయక్, టిడిపి మండల కన్వీనర్ దేవేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

ముదిగుబ్బ : మండల పరిధిలోని జొన్నలగట్టపల్లిలో నేడు జరిగే జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పాల్గొంటారని టిడిపి మండల కన్వీనర్ దేవేంద్రరెడ్డి పేర్కొన్నారు. ప్రజలు సమస్యలను అర్జీల రూపంలో అందజేయాలని చెప్పారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ

ధర్మవరం టౌన్ :పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం పట్టణ అధ్యక్షులు ముష్కిన్ ఆధ్వర్యంలో తయారు చేసిన 2018 నూతన క్యాలెండర్లను ఎస్ఐ జయనాయక్ బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు నజీర్, ఆనంద్, వెంకి, కోశాధికారి సాధిక్, భరత్, గురప్ప, దాము, పాల్గొన్నారు.

'జన్మభూమి'తో సమస్యల సత్వర పరిష్కారం



గర్భిణులకు సారె అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపనున్నట్లు మున్సిపల్ చైర్మన్ బీరేగోపాల కృష్ణ తెలిపారు. పట్టణంలోని 6, 7,8,9,10వ వార్డులలో జన్మభూమి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులకు అందజేస్తామన్నారు. చంద్రన్న బీమా పేదలకు భరోసా అన్నారు. త్వరలో పట్టణంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేస్తామని చెప్పారు. అనంతరం ఐసిడిఎస్ అధికారులు సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుర్రం రవి, వైస్ చైర్మన్ గవ్వలబాబు, కౌన్సిలర్లు పామిశెట్టి శివశంకర్, గరుగు పద్మావతి, టిడిపి నాయకులు గవ్వల నారాయణస్వామి, డాక్టర్ ఉమామహేశ్వరి, దీప్తి, ఐసిడిఎస్ సిడిపిఒ పద్మావతి, సూపర్‌వైజర్ జయంతి తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్‌లో..

మండల పరిధిలోని నేలకోట, నేలకోట తండా, ఏలుకుంట్ల గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలానాయక్, ఎంపిడిఒ వెంకటరామ్, తహశీల్దార్ మహబూబ్‌బాషా, టిడిపి నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వృక్షాల తొలగింపు

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

ధర్మవరం నుంచి బత్తలపల్లి, అనంతపురం వెళ్లే రోడ్డును నాలుగులైన్ల రహదారులుగా విస్తరిస్తున్నారు. ఇందు కోసం అడ్డంగా ఉన్నాయన్న ఉద్దేశంతో పెద్దపెద్ద చెట్లను కాంట్రాక్టర్లు నరికేస్తున్నారు. ఇంతకాలం చల్లదనాన్ని ఇచ్చిన చెట్లను నరికేస్తుండడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగ రోడ్డు విస్తరణలో భాగంగా చెట్లు తొలగించక తప్పడం లేదని గుత్తేదారులు చెబుతున్నారు.

చురుగ్గా బ్రిడ్జి పనులు :

గొట్లూరు సమీపంలోని గంగమ్మ గుడి దగ్గర నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఈ పనులను త్వరగా పూర్తీ చేసేందుకు కాంట్రాక్టర్లు కృషి చేస్తున్నారు. గతంలో ఉన్న బ్రిడ్జి స్థానంలో నాలుగులైన్ల రహదారి నిర్మాణం కోసం కొత్తదానిని నిర్మిస్తున్నారు.

రమణమహర్షి జయంతోత్సవాలు

ధర్మవరం టౌన్ :పట్టణ సమీపంలోని మార్కెట్ యార్డు వద్ద ఉన్న అరుణాచలేశ్వర్ నగర్‌లో 138వ రమణ మహర్షి జయంతి ఉత్సవాలను ఆశ్రమ వ్యవస్థాపకులు చిప్పల వెంకటప్ప ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. రమణ మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురానికి చెందిన చిన్మయ మిషన్ ఆచార్య స్వామి ఆత్మ విదానంద సరస్వతి, పాల సముద్రం నాగరాజు, మణూరు నాగరావు, అల్లు విజయ్‌భాస్కర్, కనంపల్లి ఉమారాణి, కెవిఎస్.చలపతిరెడ్డి, ఆశ్రమ వ్యవస్థాపకులు చిప్పల వెంకటప్ప, సభ్యులు సేపూరి రమణ, జింకా రాజేంద్ర ప్రసాద్, పొబ్బతి రంగనాయకులు పాల్గొన్నారు.

మద్దలచెరువు సూరికి ఘన నివాళి

ప్రజాశక్తి -కనగానపల్లి

మండలంలోని మద్దలచెరువు గ్రామంలో గంగుల సూర్య నారాయణరెడ్డి (మద్దలచెరువు సూరి) 7వ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులు బుధవారం నిర్వహించారు. గంగుల సూర్య నారాయణరెడ్డి ఫాంహౌస్‌లో ఉన్న సమాధికి ఆయన భార్య, రాప్తాడు వైసిపి నాయకురాలు గంగుల భానుమతి పుష్పగుచ్చాలు ఉంచి నివాళి అర్పించారు. ఆమెతో పాటు వైసిపి నాయకులు తోపుదుర్తి చందు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం మద్దలచెరువు సూరి పనిచేశాడని చెప్పారు. ఆయన చనిపోయి ఏడు సంవత్సరాలు కావస్తున్నా ప్రజల మనసులో ఇంకా నిలిచే ఉన్నారన్నారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సిపి నాయకులు, ఎంపిటిసి గంగుల సుధీర్‌రెడ్డి, తగరకుంట క్రిష్టారెడ్డి, సర్పంచులు జగదీశ్ గౌడ్, సుబ్రమణ్యం నాయక్, అంకే లక్ష్మన్న, ముక్తాపురం లక్ష్మినారాయణరెడ్డి, గంగుల నారాయణరెడ్డి, మారుతి ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మద్దలచెరువు సూరి సమాధి వద్ద నివాళి అర్పిస్తున్న భానుమతి

సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి విలేకరులు

పుట్టపర్తి అర్బన్ :ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఛీఫ్‌విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగర పంచాయతీలో3,4, వార్డుల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులందరికి రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కాగృహాలు మంజూరు చేస్తోందన్నారు. ఈనెల11న బుక్కపట్నం చెరువును పరిశీలించడానికి, జలహారతి ఇవ్వడానికి ముఖ్యమంత్రి రానున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోమున్సిపల్ ఛైర్మన్ బెస్త చలపతి, పుడా ఛైర్మన్ కడియాల సుధాకర్, పుడా వైస్ ఛైర్మన్ మల్లయ్య, కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ ప్రకాష్‌రావు, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, కొండసాని సురేష్‌రెడ్డి, కౌన్సిలర్లు సుబాషిణి, చెన్నక్రిష్ణమ్మ, లక్ష్మీదేవి, నాయకులు చెన్నకేశవులు, శ్రీరామిరెడ్డి, కోనంగి గంగాధర్, చింతా దామోదర్, పివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : అర్హులైన ప్రతి ఒకరికి సంక్షేమపథకాలు అందించడమేటిడిపి ధ్యేయమని చీఫ్‌విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలపరిధిలోని లోచర్ల, పోతులకుంట గ్రామాల్లో బుధవారం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. లోచర్లలో జరిగిన సభలో పాల్గొన్న పల్లె మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒకరికి పింఛన్లు, రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహాలు, రైతు, డ్వాక్రా రుణమాఫీ అందించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో స్పెషలాఫీసర్ ఓబులపతి, ఎంపిడిఒ రఘునాథ్‌గుప్త, తహశీల్దార్ వసంతకుమార్, సిఐ రవికుమార్‌తో పాటు ఆయాశాఖల అధికారులు మండలకన్వీనర్ దామోదర్‌నాయుడు, ఎంపిపి ఎస్‌వాణీ, ఎస్.శ్రీనివాసులు, ఎ.వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ లక్ష్మీనారాయణ, డీలర్ సత్తి, తదితరులు పాల్గొన్నారు.

తలుపుల: మండలపరిధిలోని ఓదులపల్లి గ్రామంలో సర్పంచి చిన్నవెంకటరమణ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభను బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా మాట్లాడుతూ అర్హులందరికి సంక్షేమపథకాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచి ఫయాజ్‌అహ్మద్, వివేకానందరెడ్డి, రాము, పండు, జెగిలి భూషణ, ఎస్సీ కార్పొరేషణ దేవానంద్, అరవిందు, ఎస్‌ఎండి ఇస్మాయిల్, అధికారులు భరత్‌కుమార్, ఎంపిడిఒ పోలప్ప, స్పెషలాఫీసర్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఛీప్‌విప్ పల్లె రఘునాథరెడ్డి

ఓబుళదేవరచెరువు : పార్టీలకతీతంగా అర్హులైన వారికి సంక్షేమపథకాలు అందిస్తున్న ఘనత టిడిపికే దక్కుతుందని జడ్పీటీసీ పిట్టా ఓబులరెడ్డి, ఎంపిపి ఇస్మాయిల్ పేర్కొన్నారు. బుధవారం మండలపరిధిలోని ఇనగలూరు, మిట్టపల్లి గ్రామాల్లో జన్మభూమి మాఊరు గ్రామసభలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రత్యేకాధికారి శివప్రసాద్‌రాజు, తహశీల్దార్ ఎల్‌రెడ్డి, ఎంపిడిఒ కావలి నాగరాజుతో పాటు ఆయాశాఖల అధికారులు, ఎంపిటిసి ఉషారాణి, పార్టీ కన్వీనర్ శంకర్‌నాయుడు, కోఆప్షన్ నిజాం, ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

ప్రజాశక్తి-కదిరి రూరల్

స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా యుటిఎఫ్ కందికుంట నారాయణమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పనిచేస్తున్న 20మంది మహిళా ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యా అవార్డులను అందించారు. ఈకార్యక్రమానికి డీఎస్పీ శ్రీలక్ష్మీ, ట్రస్టు ఛైర్మన్ యశోదమ్మ, ఎంఇఒ చెన్నక్రిష్ణ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. అనంతరం 250మంది పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెంటీరియల్‌నుపంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శాంతమ్మతోపాటు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్యసాయి ట్రస్టు సభ్యులతో జెసి-2 చర్చలు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సత్యసాయి ట్రస్టు సభ్యులు ఆర్‌జె రత్నాకర్, ప్రసాద్‌రావులతో జాయింట్ కలెక్టర్-2 ఖజామొద్దీన్ చర్చించారు. బుధవారం ప్రశాంతి నిలయంలో జరిగిన చర్చల్లో ముఖ్యమంత్రి పర్యటనపై చర్చించనట్లు సమాచారం. ట్రస్టు ఆధ్వర్యంలో రూ.42కోట్లతో విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించిన పరిశోధన కేంద్రాన్ని ముఖ్యమంత్రి పర్యటనలో ప్రారంభించే అవకాశాలున్నాయి. దీనిపై ట్రస్టు సభ్యులతో జెసి-2 ఆరా తీశారు. అనంతరం ప్రశాంతి నిలయంతోపాటు స్టేడియం, సత్యసాయి విమానాశ్రయాన్ని పరిశీలించారు. విమానాశ్రయ సిబ్బందితో ముఖ్యమంత్రి ఏర్పాట్లుపై చర్చించారు. జెసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన వివరాలు ఇంకా పూర్తిగా అందాల్సి ఉందని, రెండురోజుల్లో పర్యటన వివరాలపై స్పష్టత వస్తుందని చెప్పారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి- కొత్తచెరువు

ఈనెల11న సిఎం పర్యటన సందర్భంగా బుధవారం కొత్తచెరువమ్మ ఆలయం వద్ద ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ఖజామొద్దీన్ పరిశీలించారు. ఆలయం వెనుక ఉన్న ముళ్లపొదలను, రాళ్లను జెసిబిలతో ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు తొలగిస్తున్న పనులను పరిశీలించారు. సభావేదిక ఏర్పాట్లను అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో రామమోహన్, తహశీల్దార్ వసంతకుమార్, సిఐ రవికుమార్, మాజీ సర్పంచి హరినాథ్‌చౌదరి, విజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండరు ఆవిష్కరిస్తున్న అధికారులు, తదితరులు

ప్రజాశక్తి క్యాలెండరు ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

ప్రజాశక్తి 2018 మక్యాలెండర్‌ను స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి దేవమ్మ, ఎంపిడిఒ వెంకటాచలపతి బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకువస్తున్న ప్రజాశక్తి దినపత్రిక ప్రతిఏడాది పాఠకులను ఆకట్టుకునేలా క్యాలెండర్‌ను తీసుకువస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, బాలిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు తలారి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

5 కె రన్‌ను విజయవంతం చేయాలి : ఆర్డీవో

గుంతకల్లు : ఈనెల 7న గుంతకల్లులో జరిగే జిల్లా స్థాయి 5కె రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్డీవో మలోలా పేర్కొన్నారు.బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 7వ తేదీన గుంతకల్లులో 5కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందన్నారు.ఈ కార్యక్రమాని కి జిల్లాలోని మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు,సిబ్బంది తప్పక హాజరుకావాలని ఆదేశించారు.అదేవిధంగా విద్యాసంస్థల నుండి విద్యార్థులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బాషామొహిద్దీన్,మున్సిపల్ ఛైర్‌పర్సన్ కోడెల అపర్ణ,వైస్ ఛైర్మెన్ శ్రీనాథ్‌గౌడ్,తహశీల్దారు హరిప్రసాద్,మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ,ఎంఇఒ కుల్లాయప్ప,మెప్మా ప్రాజెక్టు పట్టణాధికారి రామాంజినేయులు, సిఐ రాజా, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చిత్రావతి నదికి నీటి కేటాయింపు

ఎమ్మెల్యే యామినీబాల

ప్రజాశక్తి-యల్లనూరు

మండల పరిధిలోని చిత్రావతి నదికి నీటిని కేటాయించడంతో ఎమ్మెల్యే యామినీబాల, మండల నాయకులు బోగటి నారాయణరెడ్డి, కల్లూరు ప్రతాప్ సిఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా లింగాల మండలం పార్నపల్లి చిత్రావతి నది వద్ద సిఎం చంద్రబాబునాయుడు నిర్వహించిన సమావేశంలో తాము వినతిపత్రం అందించడంతో సిఎం దిగువ ప్రాంతానికి అర టిఎంసి నీటిని కేటాయించారన్నారు. నీటి కేటాయింపుతో మండల ప్రజలకు సాగు, తాగునీటి సమస్యలు తీరుతాయని మండల టిడిపి నాయకులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇటీవలే చిత్రావతి నదికి లీకేజీ నీరు రావటంతోనే మండలంలో నీటి సమస్య కొంత తీరిందని అన్నారు. ఇక ఈ అర టిఎంసి నీరు వస్తే రైతులకు లబ్ధి చేకూరుతుందని నాయకులు అన్నారు.

రుణమేళా

ప్రజాశక్తి-కదిరి రూరల్

ఖాతాదారుల సొంతింటి కల నెరవేరడం కోసం ఎపిజిపి అతి తక్కువ వడ్డీతో రుణం అందిస్తున్నట్లు ఆ బ్యాంకు ఆర్‌ఎమ్ శ్రీరంగన్న పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు సంబంధిత శాఖలను సంప్రందించి గృహరుణాలు పొంది సొంతింటి కలను సాకారం చేసుకోవాలన్నారు. అన్ని ఛార్జీలు మినహాయిస్తూ, రుణం అందిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో సీనియర్ మేనేజర్ బాలక్రిష్ణ, రాఘవేంద్ర, మేనేజర్ రామక్రిష్ణ, అసిస్టెంట్ మేనేజర్ నాగభూషణం, ఎంజిరోడ్డు శాఖాధికారులు లోకేష్ పాల్గొన్నారు.



రుణమేళా పోస్టర్లు విడుదల చేస్తున్న ఆర్‌ఎమ్

'జన్మభూమి'లో నిరసనల వెల్లువ

ప్రజాశక్తి విలేకరులు

నల్లచెరువు :మండలపరిధిలోని పి.కొత్తపల్లి పంచాయతీలో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమాన్ని గ్రామస్థులు అడ్డుకున్నారు. గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, అర్హులకు సంక్షేమ పథకాలు అందలేదని ఎంపిడిఒ ముగ్బల్‌బాషా, తహశీల్దార్ కళావతితో వాగ్వాదానికి దిగారు. ఎస్‌ఐ జోగిప్రసాద్‌బాబు జోక్యం చేసుకుని ప్రజలకు సరిద్దిచెప్పడంతో శాంతించారు. దీంతో జన్మభూమి కార్యక్రమం తూతూమంత్రంగా ముగించారు. ఎస్.మొలకలపల్లి పంచాయతీ జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా సంక్రాంతి కానుకలను అందించారు. ఈకార్యక్రమంలో గాజేఖాన్‌ఫయాజ్, స్పెషలాఫీసర్ సాజిదాబేగం, అబ్దుల్‌ఖాదర్, నాగభూషణంనాయుడు, ఆనంద్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

తలుపుల : మండలపరిధిలోని వేపమానిపేట పంచాయతీలో జరిగిన జన్మభూమి గ్రామసభకు స్పందన కన్పించలేదు. గురువారం జరగాల్సిన జన్మభూమిని బుధవారం నిర్వహించడంతో పెద్దగా స్పందన లేకపోయింది. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శివయ్య, జన్మభూమి కమిటీ సభ్యులు శ్రీనివాసులరెడ్డి,శ్యామ్‌సుందర్‌రెడ్డి, విఆర్‌ఓ నరసింహులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండలపరిధిలోని వేపరాల, తుమ్మలబైలు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో గ్రామస్తులు హౌసింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిటిసి శ్వేతరాణి, సర్పంచ్ సరస్వతమ్మ, మహ్మద్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఎన్టీఆర్‌గృహాలకు పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా, ఒకటికూడా అందలేదన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో స్పెషలాఫీసర్ వన్నూరుస్వామి, ఎంపిడిఒ కె.శ్రీరాములు, తహశీల్దార్ శ్రీనివాసులు ఆయాశాఖల అధికారులు, జిల్లా కోఆప్షన్ అబ్దుల్ రహూక్, మండలకోఆప్షన్ ఎస్‌పి సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి రూరల్ : జన్మభూమి మాఊరు కార్యక్రమం వచ్చిందంటే అర్హులు పింఛన్లు, రేషన్, గృహనిర్మాణాలకోసం ఎదురు చూస్తుంటారు. కానీ ఐదోవిడత జన్మభూమిలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలను చదవడానికే సమయం అంతా సరిపోతోందని లబ్ధిదారులు వాపోతున్నారు. రూరల్ పరిధిలోని కొండమనాయునిపాళ్యం, కె.కుంట్లపల్లి గ్రామాల్లో బుధవారం జన్మభూమి మాఊరు మందకొడిగా సాగింది. కుంట్లపల్లిలో జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, ఆర్డీవో రామమోహన్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో స్పెషలాఫీసర్ ఆనంద్, పలుశాఖాధికారులు పాల్గొన్నారు.



నల్లచెరువు మండలంలోని జన్మభూమిలో ఏర్పడిన గందరగోళ పరిస్థితి

నిరసనలు..నిలదీతలు

జన్మభూమి- మాఊరుకు సమస్యల వెల్లువ



అధికారులను నిలదీస్తున్న మహిళలు

ప్రజాశక్తి-విలేకరులు

హిందూపురం టౌన్‌లో..

5వ విడుత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో బాగంగా బుధవారం రూరల్ మండలం మలుగూరు గ్రామంలో గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా రంగపురం గ్రామానికి చెందిన మహిళలు అధికారులను గ్రామసమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఒక దేవాలయంగానీ, ఒక అంగన్‌వాడీ కేంద్రంగానీ లేదని ఎలా ఉండాలని ప్రశ్నించారు. గతంలో ఎన్నోసార్లు సమస్యలను అధికారులు దృష్టికి తీసుకొచ్చినా ఒక్కరూ కూడా పట్టించుకోలేదన్నారు. మలుగూరులో తాగునీటి సమస్య ఉందని పరిష్కరించాలని, ఉద్యోగాలు, ఉపాధి లేక గ్రామంలో యువత వలసలు వెళుతున్నప్పటికి ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదన్నారు. ఈ సందర్భంగా బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ సంక్షేమాల గురించి వివరించారు. ఉపాధి కూలీలకు జాబ్‌కార్డులు, రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుభద్రమ్మ, జడ్పీటీసీ ఆదినారాయణ, తహశీల్దార్ విశ్వనాథ్, ఎంపిడిఒ శ్రీలక్ష్మి, మలుగూరు సర్పంచి రశీద్, ఎసిడిపిఒ శ్రీలక్ష్మి, రూరల్ సిఐ వెంకటేషులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం మహిళల నిరసన

రొద్దం:చెరుకూరు బిసి కాలనీలో నాలుగు సంవత్సరాలుగా గుక్కెడు తాగునీటి కోసం చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, ఎవరికి చెప్పినా సమస్యల పరిష్కరించలేదంటూ మహిళలు నిరసన వ్యక్తం చేశారు.రోడ్డుపై బైటాయించేందుకు ప్రయత్నించగా పోలీసులు జన్మభూమి జరుగుతున్న పక్కనే నిరసన తెలియజేసేందుకు అనుమతించారు. ఇఒఆర్‌డి, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ వరలక్ష్మికి సమస్యలు విన్నవించారు. కూలి పనులు వదులుకొని నీటికోసమే యాగం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించేదాకా వెళ్లేది లేదంటూ భీష్మించి కూర్చున్నారు. పైప్‌లైన్ వేయించి తాగునీటిని సమస్యను పరిష్కరిస్తామని ఇఒఆర్‌డి నసీమా హామీ ఇవ్వడంతో శాంతించారు.

అమరాపురంలో..

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన్మభూమిలో ప్రజాసమస్యలు పరిస్కరిస్తామని హామీలు గుప్పించి వెళుతున్నారే తప్ప సమస్యలు పరిష్కరించడం లేదని పింఛన్లు, ఇన్‌పుట్ సబ్సిడీ, రుణమాఫీ వంటి పథకాలు చాలా మంది రైతులు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు అందలేదని ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఆలదపల్లి, మంగళవాడకు వెళ్లే రహదారిలో అక్రమ భవన నిర్మాణం చేపట్టడం పట్ల కాంగ్రెస్, వైసిపి నాయకులు శివరాజ్ ఈరన్న, రామన్న, నరసింహమూర్తి, నారాయణ, సంజీవప్ప, ముద్దీరప్ప తదితరులు నిరసన వ్యక్తం చేశారు.

సమస్యలపై సర్పంచి ఏకరువు

గోరంట్ల రూరల్: మండలంలోని కమ్మవారిపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో సర్పంచి సుధాకర్‌రెడ్డి పంచాయతీలో సమస్యలపై ఏకరువు పెట్టారు. ముఖ్యఅతిథులుగా హాజరైన జడ్పీటీసీ సభ్యులు ఇందిరమ్మ, టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, జన్మభూమి ప్రత్యేకాధికారి ఇఒఆర్‌డి అంజినప్ప, తహశీల్దార్ మసూద్‌వలి, మండల అధికారులు, వైస్ ఎంపిపి భాస్కర్‌రెడ్డి ముందే ప్రశ్నించారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని విన్నవించినా ప్రయోజనం లేదన్నారు. ఎముకలగుట్లపల్లి, చిన్నయ్యగారిపల్లి, చొండూరు వాండ్లపల్లి, ఈ గ్రామాలలో నీటిసమస్య చాలా ఎక్కువగా ఉందని ఉన్న నిధులు సరిపోవడం లేదని ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ వివరణ ఇస్తూ వచ్చే జన్మభూమిలోపు మీ ఊరికి రోడ్డువేస్తామని లేకపోతే మీ ఊరికి ఓటు వేయండి అని అడగడానికి కూడా రామని వాగ్ధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఆసుపత్రి సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, వ్యవసాయాధికారులు, వెలుగు ఎపిఎం గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.



పరిగిలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు



గోరంట్లలో సమస్యలపై మాట్లాడుతున్న సర్పంచి

జన్మభూమికి జనం కరువు

పరిగి: ప్రభుత్వం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి జనం కరువయ్యారు. పరిగి మండలం శాసన కోటలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనంలేక వెలవెలపోగా ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానోపాధ్యాయుడు పాఠశాల విద్యార్థులతో కార్యక్రమాన్ని నింపడంతో జనంలేని లోట తీరింది. దీనిపై ఇటు నాయకులు, అటు అధికారులు కూడా సంతృప్తిని వ్యక్త పరిచి విద్యార్థులు పాఠశాలకు పోకుండా కార్యక్రమం లోనే ఉంచుకునేందుకు పలు ప్రయత్నాలు నిర్వహించారు. ఉదయం పాఠశాల ప్రార్థనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం చివరికి విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలతో ముగిసింది. ఈ కార్యక్రమంలోఎంపిపి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రదాన సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ఉద్దేశంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి నాగభూషణం, నాయకులు వెంకటేశ్, శ్రీనివాసులు, సర్పంచి శారదమ్మ, అధికారులు చైతన్య, ఎస్ఐ రామ్‌భూపాల్ పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్‌లో..

మండలపరిదిలోని హరిపురం గ్రామంలో గతేడాదిగా తాగునీటికి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం కురుబవాండ్లపల్లిలో జరిగే జన్మభూమి మాఊరు కార్యక్రమంలో కోసం వెళుతున్న అధికారులను హరిపురం గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. సర్పంచి శోభారాణికి తెలియజేసినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎంఆర్‌పిఎస్ నాయకుల నిరసన

ప్రజాశక్తి-గోరంట్ల టౌన్

మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గురువారం మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు బైఠాయించి నిరసన తెలిపారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ తెలంగాణాలో అరెస్టుకు నిరసనగా ఈ ఆందోళన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు నారాయణ, సైకిల్ నరసింహులు, రామచంద్ర, రాయలసీమ కో కన్వీనర్ నారాయణ, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సామాజిక స్పృహ పెంచుతాం

ప్రజాశక్తి-పెనుకొండ

సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ప్రేరణ కల్పించడానికి కొరియన్ విద్యార్థులు పెనుకొండకు వస్తున్నట్లు ఆర్‌డిఒ రామ్మూర్తి పేర్కొన్నారు. బుధవారం ఆర్‌డిఒ కార్యాలయంలో ఐదు పాఠశాలలకు చెందిన హెచ్‌ఎంలు, విద్యాశాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 మంది కొరియన్ విద్యార్థులు, లెక్చలర్లు పెనుకొండలో ఉంటారని, మండలంలోని ఐదు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఒ గోపాల కృష్ణ, తహశీల్దార్ హసీనా సుల్తానా, డివైఇఒ నాగభూషణం, ఎంఇఒ ఆంజనేయులు నాయక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకరయ్య, సిడిపిఒ రేవతి పాల్గొన్నారు.

యథేచ్ఛగా ప్రభుత్వ స్థలాల కబ్జా

ప్రజాశక్తి-అమరాపురం

మండల కేంద్రంలోని వైసిపి ఇందిరమ్మ కాలనీలో ఇదేగ్రామానికి చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ స్థలం కబ్జాచేసి నాలుగు ప్లాట్‌లుగా విభజించి అధునాతన భవంతి నిర్మాణం చేపట్టడంపై టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో ఎంతో మంది నిరుపేదలకు ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ స్థలాలను కేటాయించి ఇళ్లుమ ంజూరు చేయనున్నట్లు తెలిపారు. కొంతమంది అర్హులైన నిరుపేదలకు ఇళ్లస్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూడా కొందరు లేఅవుట్లలో ప్లాట్లను అక్రమంగా భవనాలు నిర్మిస్తున్నారని ఎద్దేవా చేశారు. కావున ఇందిరమ్మ కాలనీ రియల్ ఎస్టేట్‌గా మారిందని ఇలాంటి వాటిని తక్షణమే అరికట్టకపోతే భవిష్యత్తులో ఎంతో మంది అర్హులైన వారి ఇళ్లు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు.

ఎటిఎం కేంద్రానికి భూమిపూజ

ప్రజాశక్తి-గోరంట్ల టౌన్

మండల కేంద్రంలో ఎడిసిసి బ్యాంకు సమీపాన ఎటిఎం ఏర్పాటుకు ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్ శివశంకర్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎడిసిసి బ్యాంకు సొంత భవనం ఉన్నచోట ప్రతి మండల కేంద్రంలోను ఎటిఎం కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎటిఎం కేంద్రం ద్వారా ఖాతాదారులు నగదును డ్రాచేసుకొనేందుకు వీలుందన్నారు. ప్రతి ఒక్కరూ ఎటిఎం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్, సొసైటీల సంఘం అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, రఘురామ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శంకరరెడ్డి, రమణారెడ్డి, వివి రమణారెడ్డి, కార్యదర్శులు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న శివశంకర్‌రెడ్డి

సావిత్రీబాయిపూలే ఆశయాలను సాధిద్దాం

ప్రజాశక్తి-అనంతపురంసిటీ, కల్చరల్

జెఎన్‌టియూలో టీచింగ్ అండ్ నాన్‌టీచింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుష్పలత హాజరై చిత్రపటానికి పూలమా లలు వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఐయుఇసి మెంబర్ ఎండి. నాగభూషణం, ఓబులేషు, రాజశేఖర్, రాదమ్మ, అరుణ, ఉషా, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో స్థానిక పాతూరులోని శహతాజ్ నగరపాలక ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ముహితాబేగం, టీచర్ తస్లీం, పతంజలి యోగా మహేష్‌బాబు పాల్గొన్నారు.

పెనుకొండలో...

విద్యార్థినులు సావిత్రీబాయి పూలే ఆదర్శంగా తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు నాయక్ పేర్కొన్నారు. బుధవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరస్వతమ్మ అద్యక్షతన నిర్వహించగా ఎంఇఒ ఆంజనేయులు నాయక్ హాజరయ్యారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు ఘననివాళులుఅర్పించారు. అదేవిధంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌బి మోడల్ టెస్ట్ పేపర్లను దాత న్యాయవాది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుధాకర్, మడల నాయకులురమేష్, హనుమంతనాయక్, సీనియర్ ఉపాధ్యాయులు రంగనాయక్ పాల్గొన్నారు.



పూలేకు నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

హిందూపురం టౌన్‌లో..

దేశంలో వున్న ప్రతి మహిళకు సావిత్రీబాయి పూలే ఆదర్శంగా నిలిచిందని, బిఎస్పీ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీరాములు పేర్కొన్నారు. బుధవారం చదువుల తల్లి సావిత్రాబాయి పూలే 186 జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరికుమార్, ఈశ్వరయ్య, సిద్దాలప్ప, లక్ష్మినారాయణ, సుబ్బరాయప్ప పాల్గొన్నారు. బలిజి సేవా సంఘం ఆధ్వర్యంలో సింగిరెడ్డిపల్లి, ముద్దిరెడ్డి పల్లిలో సావిత్రీబాయి పూలేకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విజయలలక్ష్మి, కవిత, లక్ష్మి హేమలత, లావణ్య, పద్మ అనిత, నాగవేణి, గీతా, సుమలత, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

కంది పంట పరిశీలన

పుట్టపర్తి రూరల్:మండల పరిధిలోని కప్పలబండ గ్రామంలో కంది పంటను అధికారులు బుధవారం పరిశీలించారు. గ్రామానికి చెందిన కేశప్ప అనే రైతు తన 75 సెంట్ల పొలంలో బిఎస్‌పిఎం764 అనే కందిని వేయగా ఇది బాగా విరగ్గాసింది. దీన్ని పరిశీలించడానికి వ్యవసాయ జెడి శ్రీరామమూర్తి, పిడి సుబ్బారావు పంటను పరిశీలించారు. దిగుబడి 12 నుంచి 15 క్వింటాళ్ల వరకు రావచ్చునని ఆయన తెలిపారు. ఈ పరిశీలనలో వ్యవసాయా ధికారులు సాయిలక్ష్మి, ఎఇఒ ఆనంద్‌నాయక్, రాఘవరెడ్డి ఉన్నారు.

నకిలీ వైద్యుడిపై చర్యలు తీసుకోండి : టిడిపి

ప్రజాశక్తి-అమరాపురం

మండల కేంద్రంలోని సిండికేట్ బ్యాంకు పై భాగంలో శ్రీనివాస్ అనే వ్యక్తి రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. కనీసం విద్యార్హత లేకుండా క్యాన్సర్, షుగర్, ఆస్తమా రోగులకు చికిత్స చేస్తున్నట్లు తెలిపారు. వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి కృష్ణమూర్తి, ఈరన్న, నాగరాజు తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి విలేకరులు

తాడిపత్రి : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 2,4వ వార్డుల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడిపత్రి మున్సిపాలిటీ జాతీయస్థాయిలో గుర్తింపు పొందిందని దీనికి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు తాడిపత్రి జాతీయస్థాయిలో 12 అవార్డులను దక్కించుకుని మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అనంతరం సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ వెంకటలక్ష్మి, వైస్ ఛైర్మన్ జిలానీబాషా, కమిషనర్ శివరామక్రిష్ణ, వార్డు కౌన్సిలర్లు ఇక్బాల్, లక్ష్మి, మున్సిపల్, రెవెన్యూ, అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

యల్లనూరు : ప్రజల సమస్యలను పరిష్కరించటం కోసమే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే యామినీబాల అన్నారు. బుధవారం దంతపల్లి, సింగవరం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యామినీబాల నూతన పింఛన్లు, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బోగటి నారాయణరెడ్డి, టిడిపి నాయకులు శివనాగిరెడ్డి, కొత్తపల్లి శరత్‌నాయుడు, దంతపల్లి రాజేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పామిడిరూరల్: సంక్షేమ ఫలాలను పేదలకు అందజేసేందుకే జన్మభూమి – మా ఊరు కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోందని జడ్పీటీసీ ఆర్ జయలక్ష్మి పేర్కొన్నారు. మున్సిపాలిటీలతో పాటు మండలంలోని కత్రిమల, దేవరపల్లి గ్రామ పంచాయతీలలో అధికారులు బుధవారం జన్మభూమి గ్రామసభలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో మున్సిపల్ ఛైర్మన్ గౌస్‌పీరా రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు, వడ్డీలేని రుణాలు, చంద్రన్న బీమా బాండ్లు, సంక్రాంతి కానుకలు అందజేశారు. కత్రిమలలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎంపీపీ గుర్రం సుమిత్రమ్మ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్‌యార్డు ఛైర్మన్ కలవకూరి ప్రభాకర్‌చౌదరి, సర్పంచు తలారిమీన, ఎడిఎ వెంకటసుబ్బారెడ్డి, ఎంపిడిఒ రమేష్‌నాయక్, టిడిపి మండల కన్వీనర్ ప్రభాకర్‌చౌదరి, సీనియర్ నాయకులు నారాయణస్వామి, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి కరూరు శివశంకర్, కౌన్సిలర్లు వైయూ రామాంజనేయులు, టీటీ రమణారావు, డీఆర్ శ్యామ్‌రావు, చెన్నవరం మహబూబ్‌బాషా, షమీమ్‌భాను, తహశీల్దార్ రమణారెడ్డి, ఎంపిడిఒ రమేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండల పరిధిలోని ఉల్లికల్లు, పెరవళి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. పెరవళి గ్రామంలో అంగన్‌వాడీ విద్యార్థులకు సంక్రాంతి పండుగ సందర్భంగా టిడిపి మండల నాయకుడు మారుతినాయుడు యూనిఫాంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జయరాం, వైస్ ఎంపిపి సుబ్బమ్మ, సర్పంచి లక్ష్మినారాయణమ్మ, మారుతీనాయుడు, స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ శ్రీలత, ఎఒ సత్యనారాయణ, కరెంట్ ఎఇ ప్రసాద్, వైద్యులు రమణానాయక్, ఆంజినేయులు నాయక్, విఆర్‌ఒ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మండలంలోని కొర్రపాడు, జంతులూరు గ్రామాల్లో జన్మభూమ కార్యక్రమాన్ని సర్పంచులు శీలావతి, గుర్రప్ప నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్‌గా కింద పంచాయతీ కార్మికులు రిక్షాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అశోక్‌కుమార్, ఎంపిటిసి నారాయణస్వామి, నాయకులు మల్లేష్, సోము, ఎంపిడిఒ ప్రదీప్‌కుమార్, తహశీల్దారు రామక్రిష్ణయ్య ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నార్పల: ప్రజాసమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జడ్పిటిసి ఆలం శిరిషా అన్నారు. బుధవారం నడిమిదొడ్డి, చామలూరు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ ఫౌండేషన్ వెంకటనరసానాయుడు. టిడిపి జిల్లా కార్యదర్శి ప్రతాప్‌చౌదరి, తహశీల్దారు శ్రీధర్‌బాబు, ఎంపిడిఒ సాల్మన్‌రాజ్, ప్రత్యేక అధికారి బాషా, మండల కన్వీనర్ ఎర్రినాగప్ప, వైస్ ఎంపిపి తిప్పన్న వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామసభల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు

పెద్దవడుగూరు : ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బుధవారం ఎంపిపి దేవమ్మ పేర్కొన్నారు. కాసెపల్లి, పురనాకుంట, చింతలచెరువులో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. చింతలచెరువులో జరిగిన సభకు ప్రజలనుంచి స్పందన కరువైంది. పురనాకుంట, కాసేపలికలల్లో జనం పలుచగా హాజరైయ్యారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటాచలపతి, ఇఒఆర్‌డి అలివేలమ్మ, డిప్యూటీ తహశీల్దార్ సౌజన్య లక్ష్మీ ఆయాశాఖల అధికారులు, జిల్లా ఉపాధ్యక్షులు అవలం పల్లి కేశవరెడ్డి, కన్వీనర్ కొండురూ కేశవరెడ్డి, బాలిరెడ్డి, మాజీ జడ్పీటీసీ చిరంజీవి, సర్పంచ్‌లు పెద్దక్క, లక్ష్మీదేవి, మహేశ్వర్‌రెడ్డి, ఎస్‌ఐ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: మండల పరిధిలోని చీమలవాగుపల్లి, నరసాపురం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, తహశీల్దారు రమాదేవి, ఎంపిడిఒ అనురాధ ఆయాశాఖల అధికారులు, చీమలవాగుపల్లి సర్పంచి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : పట్టణంలోని చెర్లోపల్లి కాలనీలో జన్మభూమి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్ పర్సన్ తులసమ్మ చంద్రన్నకానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వీరభద్రయ్య, ఎంపిడిఒ జలజాక్షి, తహశీల్దారు విజయకుమార్, డిప్యూటీ తహశీల్దారు మునివేలు, కౌన్సిలరు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.


పింఛను మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే యామినీబాల

సమస్యలు పరిష్కరించలేని 'జన్మభూమి' ఎందుకు..?

ప్రజాశక్తి-నార్పల

సమస్యలు పరిష్కరించలేని జన్మభూమి గ్రామసభలు ఎందుకని సిఐటియు జిల్లా నాయకులు ప్రభుదాస్ ప్రశ్నించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన అర్జీలకు ఇంతవరకు పరిష్కారం లభించలేదన్నారు. గతంలో ఇచ్చిన అర్జీలే పరిష్కారం కానప్పుడు ఐదవ విడత జన్మభూమిని నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

రిలే దీక్షలు

ప్రజాశక్తి-తాడిపత్రి

ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేపట్టిన దీక్షకు మద్దతుగా స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పెద్దిరాజు, నాయకులు శ్రీనివాసులు, శివ, సత్య, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

రమణ మహర్షి జయంతి

ప్రజాశక్తి- తాడిపత్రి

పట్టణంలోని పెన్నానది తీరాన ఉన్న భగవాన్ రమణ మహర్షి 138వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతపురానికి ు చెందిన సంధ్యామూర్తి కళాకారుల బృందం చేసి కూచిపూడి నృత్యం పలువురిని ఆకట్టుకుంది. అనంతరం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా స్థానిక పాత పెన్నానది వంతెన వద్దనున్న శ్రీ సౌభాగ్యసింధు శరణాలయంలోని అనాధ విద్యార్థులకు శ్రీవిద్యానికేతన్ తెలుగు పండిట్ విద్యార్థులు బుధవారం అన్నదానం చేశారు. ప్రతి ఏటా శరణాలయంలోని విద్యార్థులను పరామర్శించి తమవంతు సాయంగా అన్నదానం చేపట్టినట్లు విద్యార్థులు శ్రీకాంత్, క్రాంతి, నరేష్, మహేష్, గణ తదితరులు తెలిపారు.

వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెట్టండి

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కళాశాల ప్రిన్సిపల్‌కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి విద్యా కోర్సులు లేకపోవడంతో ఇంటర్ విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కళాశాలలో కోర్సులను ప్రవేశపెట్టి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు శాంతకుమార్, కల్యాణ్, ధనుంజయకుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

ప్రాథమికోన్నత పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

మండల పరిధిలోని నరసాపురం, చీమలవాగుపల్లి, గార్లదిన్నె గ్రామాల్లోని ప్రాథమికోన్నత పాఠశాలలను డిఇఒ లక్షినారాయణ బుధవారం ఆకస్మికంగా తనికీ చేశారు. విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ మాధవ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


అధికారులపై మండలి ఛీఫ్‌విప్ ఆగ్రహం

ప్రజాశక్తి విలేకరులు

వజ్రకరూరు : అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని ఎమ్మెల్సీ, శాసనమండలి చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్ అన్నారు. బుధవారం చాబాల గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కృషి చేస్తుంటే ప్రభుత్వ అధికారులు మాత్రం ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకుల్లో మూడవ విడుతల రుణమాఫీ సొమ్ము జమైనా రైతుల ఖాతాల్లో జమకాకపోవటంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అవసరమైతే రీజనల్ మేనేజర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఉపాధి బిల్లులు 7 నెలలుగా తమకు రాలేదని గ్రామస్తులు తెలపటంతో ఎపిఒ ప్రసాద్‌తో విషయం తెలుసుకుని వెంటనే పిడి కార్యాలయానికి ఫోన్‌చేసి సంక్రాంతి పండుగలోగా బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. పాఠశాల భవనాల కూల్చివేతపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయగా ఎస్‌ఎస్‌ఎ అధికారుల ద్వారా సమాచారం తీసుకుని తక్షణం నిర్మించేలా చూడాలని ఆదేశించారు. నీటి సరఫరా కోసం బోర్లకు మోటర్లను వెంటనే బిగించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఎస్సీ కాలనీలో 11కెవి విద్యుత్ లైన్లు ప్రాణాంతకంగా మారాయని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురావటంతో రెండు రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. ఎస్‌ఐ జనార్ధన్‌నాయుడు బందోబస్తును నిర్వహించారు.

పుట్లూరు : సమస్యలు పరిస్కరించనప్పుడు జన్మభూమి పేరుతో ప్రజలను ఎందుకు మోసం చేయాలని ప్రజలు అధికారులను ప్రశ్నించారు. బుధవారం ఎస్.గూడూరు గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీరాములు, తహశీల్దారు పుల్లన్న, ఎంపిడిఒ మధుసూదన్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ శ్రీనివాసకుమార్ ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్ : మండల పరిధిలో గుండాలతండా, ములకలపెంట, కొంగనపల్లి గ్రామాలలో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో సమస్యలు వెల్లువెత్తాయి. గుండాల తాండా గ్రామంలో అప్పులు చేసి నిర్మించుకున్న మరుగుదొడ్లకు నెలల గడచిపోతున్నా బిల్లులు చెల్లించలేదన్నారు. అర్హులైన వితంతువులు, వృద్ధులు పలుమార్లు పింఛన్‌కొరకు దరఖాస్తు చేసుకున్నప్పటికి పింఛన్ ఇవ్వలేదన్నారు. ఎన్‌టిఆర్ ఇళ్లు నిర్మించుకున్న తరువాత ఆధార్‌లింక్ వెరొక పేరుమీద ఉందంటు బిల్లులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ములకలపెంట గ్రామంలో జన్మభూమి కమిటి సభ్యులు తమ బంధువులకు రుణాలు, ఇళ్లు మంజూరు చేసుకుంటున్నారే తప్ప అర్హులైన వారిని పట్టించుకోవడం లేదని గ్రామస్తులు విమర్శించారు. తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరైనప్పటికి సర్పంచి బంధువుల జోక్యంవల్ల ఇప్పటికి నిర్మాణ జరగలేదన్నారు. మురుగుకాలువలు వేయకుండా సిసి రోడ్లు నిర్మించడం ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఉన్నత పాఠశాలకు 5 సంవత్సరాలు గడిచినా టీచర్లను నియమించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సుంకలమ్మ, రంగమ్మ, సోమశేఖర్, అధికారులు తహశీల్దార్ హరిప్రసాద్, ఎపిడి విజయలక్ష్మి, తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.


అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండలి ఛీఫ్‌విప్ పయ్యావుల కేశవ్

కియా ఉద్యోగాల్లో జిల్లావాసులకు ప్రాధాన్యత

కలెక్టర్ వీరపాండియన్



మాట్లాడుతున్న కలెక్టర్ వీరపాండియన

ప్రజాశక్తి-పెనుకొండ రూరల్

కియోకార్ల పరిశ్రమలో తీసుకునే ఉద్యోగుల ఎంపికలో జిల్లా వాసులకు ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ వీరపాండియన తెలిపారు. మండల పరిధిలోని అమ్మవారిపల్లి జాతీయ రహదారి పక్కన ఏర్పడుతన్న కియా కార్ల పరిశ్రమ పనులు మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వీరపాండియన్ పేర్కొన్నారు. బుధవారం అమ్మవారి పల్లి సమీపం వద్ద కియా కార్ల పరిశ్రమ కార్యాలయంలో కార్లపరిశ్రమ ఎండి సిమ్ కొరియా బృందంతో సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ వీరపాండియన్ విలేకరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి నెల నుంచి ఉద్యగ అవకాశాలకోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ముందుగానే ప్రజలకు తెలియజేస్తామని ఆన్లైన్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. 2019 మార్చిలోపు పారిశ్రమ పూర్తి అయి కార్లు బయటికి రావాలని, ఫిబ్రవరి నుంచి జూన్ జులై వరకు దరఖాస్తులు స్వీకరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొరియా దేశస్తులు జిమ్, జూడు, ఎపిఐఐసి జెడ్ఎం రఘునాథమ్, డిపిఆర్ఓ జయమ్మ, ఆర్డిఓ రామ్మూర్తి పాల్గొన్నారు.

10న ఎల్కెపిలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ నెల 10న స్థానిక లలిత కళాపరిషత్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎల్కెపి కార్యదర్శి జి.నారాయణ స్వామి పేర్కొన్నారు. పోటీల్లో ప్రథమ బహుమతి కింద రూ.3 వేలు, ద్వితీయ బహుమతి కింద రూ.2వేలు, తృతీయ బహుమతి కింద రూ.వెయ్యి నగదు బహుమతులు అందజేస్తా మన్నారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని వివరించారు. ఆసక్తి గల మహిళలు ఈనెల 9వ తేదిలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. 08554-220712 నంబర్ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

మరుగుదొడ్ల నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం తగదు

జడ్పీ సిఇఓ శోభాస్వరూపరాణి

ప్రజాశక్తి-చిలమత్తూరు

మండలంలో మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యంలో అధికారులు వెనుకబడి ఉన్నారని, వెంటనే నిర్మాణాలను వేగవంతం చేయాలని జడ్పీసిఇఓ శోభాస్వరూపరాణి సూచించారు. ఫిబ్రవరి 28వ తేదీ నాటికి జిల్లా కలెక్టర్ నిర్దేశించిన లక్ష్యాలను వెంటనే పూర్తిచేసి మరుగుదొడ్ల రహిత జిల్లాగా పనులు చేయాలని హెచ్చరించారు. మండలంలో 8750 మరుగుదొడ్లు మంజూరు కాగా కేవలం 1627 మాత్రమే ఇప్పటికే పూర్తిచేయడం ఏమిటని మండి పడ్డారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరుగుదొడ్ల నిర్మాణంలో వెనుకబడిన మండలాలకు జిల్లాస్థాయి అధికారులు పర్యవేక్షణ, జన్మభూమి కార్యక్రమం నిర్వహణతో పాటు చెత్తతో సంపద తయారీ కేంద్రాల పరిశీలనపై చిలమత్తూరు మండలానికి వచ్చినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 460 చెత్తతో సంపద కేంద్రాలు మంజూరయ్యాయని, వాటిలో 33 పూర్తికాగా 194 వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయన్నారు. చిలమత్తూరు మండలంలో మరుగుదొడ్ల నిర్మాణం చెత్తతో సంపద తయారీ కేంద్రం నిర్మాణాల్లో వెనుకబడి ఉన్నారని, పనులు వెంటనే వేగవంతం చేయాలని హెచ్చరించారు. జడ్పీ పరిపాలన అధికారి వెంకటనాయుడు, ఇన్చార్జ్ ఎంపిడిఓ రమణమూర్తి, ఇఓఆర్డి నటరాజ్ ఉన్నారు.

జిల్లా అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి -బత్తలపల్లి

జిల్లా సర్వతోముఖాభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని జిల్లా ఇంఛార్జ్ మంత్రి, రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మాల్యవంతం గ్రామంలో సర్పంచి హేమలత అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ చిత్రావతి నదిలో 10 టీఎంసీల నీటిని నిల్వ చేయనున్నామని, దీని ద్వారా చెరువులకు నీరు ఇవ్వడమే గాక భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. చిత్రావతి డ్యాం నిర్మాణం కొరకు ముంపు గ్రామాల రైతులకు ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ నెల 11న ముఖ్యమంత్రి చంద్రబాబు కృష్ణా జలాలతో నింపిన ధర్మవరం, బుక్కపట్నం చెరువులలో గంగపూజ నిర్వహించనున్నారని, ధర్మవరం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ధర్మవరం చెరువు నిండడానికి కారణం అని కొనియాడారు. జిల్లాలో కంపెనీల ఏర్పాటుతో భూములకు భారీగా ధరలు పెరిగాయన్నారు. భూములను రైతులు ఎవరూ ఒక్క ఎకరా భూమి అమ్ముకోవద్దని రాబోయే రోజుల్లో అదే భూములలో బంగారాన్ని పండించే రోజులు రానున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పిఏబిఆర్ నీటితో జిల్లాలోని పలు చెరువులతో పాటు నియోజకవర్గంలోని పలు చెరువులకు సుమారు 50 శాతం మేర నీటితో నింపడం జరిగిందన్నారు. అనంతరం రైతు రథం కింద ట్రాక్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యేలను గజమాలతో సంయుక్తంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రమామణి, ఆర్డీఓ బాలానాయక్, ధర్మవరం మార్కెట్ యార్డు ఛైర్మన్ కమతం కాటమయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి సునీత

కనగానపల్లి :తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత అన్నారు. మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించామని, ముఖ్యంగా రైతులకు రుణమాఫీ, రేషన్ కార్డులు, పింఛన్లు, ఇన్పుట్ సబ్సీడీ, తదితర సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందిస్తున్నామన్నారు. అనంతరం గ్రామంలోని గర్భిణీలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. అలాగే రైతులకు మంజూరైన రైతు రథం ట్రాక్టర్లను పంపిణీ చేశారు. నూతన రేషన్ కార్డులను పంపిణీ చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పద్మగీత, తహశీల్దార్ కుమారస్వామి, ఎంపిడిఓ కుళ్లాయిస్వామి, ఇఓఆర్డీ మమతాదేవి, ఎఓ జగదీశ్, సొసైటీ అధ్యక్షులు కుర్లపల్లి రాజప్ప, టిడిపి నాయకులు మామిళ్లపల్లి మాజీ సర్పంచులు బల్లే నారాయణస్వామి, శంకర్రెడ్డి, టిడిపి నాయకులు దేవరాజు, నాగేంద్ర, సర్పంచులు తలారి సుబ్బయ్య, బంగి మల్లేషు, జిల్లా ఉపాధ్యక్షులు నెట్టెం వెంకటేశ్, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగుపట్టాల కోసం రైతుల ఆందోళన

జన్మభూమిని అడ్డుకున్న వ్యకాసం నాయకులు

ప్రజాశక్తి - సోమందేపల్లి

మండల పరిధిలోని తుంగోడు పొలంలోని 28 సర్వేనంబర్లో సాగులో ఉన్నటువంటి రైతులకు సాగుపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని రైతులు అడ్డుకున్నారు. దాదాపు 50 ఏళ్లుగా సాగులో ఉన్నప్పటికి ప్రభుత్వం పట్టాలు, పాసుపుస్తకాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రైతులు వాపోయారు. తుంగోడులో సమావేశం ప్రారంభంకాగానే రైతులు, వ్యకాసం నాయకులు బాలస్వామి, హనుమయ్య, సతీష్, అశోక్, రాజగోపాల్ బైఠాయించి నిరసన తెలిపారు. రెవెన్యూ అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చేవరకు తాము ఆందోళన కొనసాగిస్తామని బీష్మించు కూర్చున్నారు. ఆర్ఐ రవిశేఖర్రెడ్డితో ఎంపిడిఓ నాగన్న సమాధానం చెప్పించడానికి ప్రయత్నించగా తహశీల్దార్ హామీ ఇస్తేనే తాము ఆందోళన విరమిస్తామని పట్టుబట్టారు. పోలీసులు నచ్చచెప్పడానికి ప్రయత్నించగా ఆందోళనకారులు వెనక్కితగ్గలేదు. వారి నినాదాలు, నిరసనల మధ్య జన్మభూమి కొనసాగింది. పెద్ద ఎత్తున రైతులు చేరుకోవడంతో పెనుకొండ సిఐ శ్రీనివాసులు కూడా అక్కడికి చేరుకుని ఎలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. టిడిపి మండల కన్వీనర్ సిద్ధలింగప్ప, మాజీఎంపిపి వెంకటేశులు, జడ్పీటీసీ వెంకటరమణ ఆందోళన కారులతో వాగ్వివాదానికి దిగడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. సాయంకాలం తహశీల్దార్ రామాంజినేయరెడ్డి అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వాల్సి ఉందని చెప్పడంతో ఆందోళన విరమించారు. రేషన్, పెన్షన్, మరుగుదొడ్ల బిల్లులపై గ్రామస్తులు నిలదీశారు.



ఆందోళన చేస్తున్న వ్యకాసం నాయకులు

జన్మభూమికి నిరసనల సెగ

మండలంలో రెండు రోజులుగా జరుగుతున్న జన్మభూమి కార్యక్రమానికి ప్రజల్లోనుంచి తీవ్ర వ్యతిరేకతలు వ్యక్తమవు వుతున్నాయి. నాగినాయన చెరువులో వెలుపుకొండ క్వారీ రద్దు కోసం జన్మభూమిని బహిష్కరించగా తాజాగా తుంగోడులో సాగుపట్టాలు, స్థానిక సమస్యలపై ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించడంతో టిడిపి నాయకులు, అధికారులు కంగుతింటున్నారు. వెలిదడుకల గ్రామసభలో కూడ ప్రజలు బాగస్వాములు కాకపోవడంతో చిన్నారులచే నృత్యాలు, వృద్దులచే పద్యాలు పాడించి సమావేశాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి క్రిష్ణానాయక్, ఎంపిడిఓ నాగన్న, తహశీల్దార్ రామాంజినేయరెడ్డి, సర్పంచి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంజిఎం హెచ్ఎం జీవరత్నకు పూలే అవార్డు

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

పట్టణంలోని ఎంజిఎం పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న జీవరత్నమ్మకు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన సావిత్రీబాయి పూలే అవార్డు వరించింది. అవార్డును బుధవారం విశాఖపట్నంలో విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాస్రావు చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరుగురిని ఎంపిక చేస్తే ఇందులో హిందూపురానికి చెందిన ఎంజిఎం పాఠశాల హెచ్ఎం జీవరత్నమ్మ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి బాటలో నడిపించడంతో పాటు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులకు మంచి క్రమశిక్షణను అందించి మంచిఫలితాలు తీసుకురావడం వల్లే గుర్తింపు లభించిందన్నారు. దేశ తొలి ఉపాధ్యాయుని పేరు మీద అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇదే సందర్భంగా పురపాలక ఉపాధ్యాయ సమాఖ్యజిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దగిరి శ్రీనివాసులు, అజీజియా,నేతాజి హెచ్ఎంలు రంగనాయకులు, చంద్రశేఖర్, ఉపాధ్యాయ సంఘం నాయకులు పెన్నోబులం, జనార్ధన్ తదితరులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.



మంత్రి గంటా చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న హెచ్ఎం జీవరత్న